ప్రజాహితమే మా అభిమతం

# సాక్ష్యం

Telangana

తెలుగు దినపత్రిక

హైదరాబాద్
సోమవారం, 07 ఏప్రిల్ 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 98
పేజీలు: 08 | వెల: రూ.2:00

WWW.SAKSHYAM.COM




## తెలంగాణ సర్కార్ పెట్టుబడుల వేట

**పెట్టుబడులే లక్ష్యంగా దూసుకెళ్తోన్న ప్రభుత్వం**
**బిజినెస్ కాంక్లేవ్‌లో పలు సంస్థలతో ఒప్పందాలు**
**త్వరలో జపాన్ టూర్ కు వెళ్లనున్న సీఎం**

ఇంటా బయటా పెట్టుబడుల వేట సాగిస్తోంది తెలంగాణ ప్రభుత్వం. అటు సీఎం జపాన్ టూర్‌ను అనౌన్స్ చేశారో లేదో% ఇటు హైదరాబాద్‌లో జరిగిన బిజినెస్ కాంక్లేవ్‌లో పలు సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నారు. తెలంగాణ అభివృద్ధి

మిగతా 2 లో..



## నీటి వాటాలపై తేల్చుకునేందుకు సిద్ధమైన తెలంగాణ

**వైద్యనాథన్ తో మంత్రి ఉత్తమ్ కుమార్ భేటీ**
**ట్రిబ్యునల్‌లో గట్టిగా వాదనలు వినిపించాలని నిర్ణయం**

కృష్ణా జలాల విషయంలో ఆంధ్రప్రదేశ్‌తో నెలకొన్న వివాదంపై తెలంగాణ ప్రభుత్వం సీరియస్‌గా దృష్టి సారించింది. ఏపీ తన వాటాకు మించి నీటిని వాడుకుంటుందనే

మిగతా 2 లో..



# అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం..

## రామనామ స్మరణలతో మారు మ్రోగిన భద్రాద్రి

## పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన ముఖ్యమంత్రి

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఏప్రిల్ 06,( సాక్ష్యం న్యూస్ ): జగదానంద కారకుడు, జగదా భిరాముడు, భక్తకోటి ప్రజలు తీరొక్క పేరుతో పిలుచుకునే భద్రాద్రి రాములోరి కల్యాణ వేడుక భద్రాచలం లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా అభిజిత్ లగ్నంలో రాముడు, జగన్మాత సీతమ్మ మెడలో మాంగళ్యధారణ చేశారు. సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. దేవదేవుడి కల్యాణవైభోగాన్ని కనులారా వీక్షించిన భక్తజనం పులకించారు. లోక కల్యాణంగా భావించే శ్రీ సీతారాముల



కల్యాణం భద్రాచలంలో అంగరంగ వైభవంగా సాగింది. తెల్లవారుజామున 2 గంటలకు ఆలయాన్ని తెరిచి సుప్రభాత సేవ నిర్వహించారు. అనంతరం తిరువారాధన, ఉదయం 4 నుంచి 5 గంటల వరకు మూలవర్లకు అభిషేకం నిర్వహించారు. ఉదయం 8 గంటలకు ధ్రువమూర్తుల కళ్యాణం నిర్వహించారు. ఈ క్రతువు ముగిసిన తర్వాత కళ్యాణ మూర్తులకు అలంకరణ చేసి మిథిలా మండపానికి ఊరేగింపుగా తీసుకువచ్చారు. మిథిలా మైదానంలో కిక్కిరిసిన భక్తజన సందోహం మధ్య ఉదయం 10:30 గంటలకు వేదమంత్రోచ్చారణల నడుమ కల్యాణ ఘట్టం ప్రారంభమైంది. మొదట మేళతాళాలు, భక్తుల జయజయద్వానాల మధ్య

మిగతా 3 లో..



# సన్న బియ్యం ఆహారాన్ని రుచి చూసిన సీఎం

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 06 ,(సాక్ష్యం న్యూస్), శ్రీరామనమే ఉత్సవాల సందర్భంగా భద్రాచలం విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి సన్న బియ్యం ఆహారాన్ని రుచి చూశారు .ఆదివారం బూర్గంపహాడు మండలంలోని సారపాక పంచాయతీ పరిదిలోని ముత్యాలంపేట గ్రామంలో సన్న బియ్యం లబ్ధిదారులైన బోరం శ్రీనివాస్ , రాధా గృహాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా బోరం శ్రీనివాస్ కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రికి, మంత్రులకు హారతితో స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. భోజన సమయంలో కుటుంబంతో ఆత్మీయంగా మమేకమై వారి కుటుంబ పరిస్థితులు, జీవన విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బోరం శ్రీనివాస్ మాట్లాడుతూ సన్న బియ్యం పథకం ఎంతో మంది నిరుపేదలకు ఉపయోగ పడుతుందని తెలిపారు. మానవతా దృక్పథంతో నడిపిస్తున్న గొప్ప పథకం అని ముఖ్యమంత్రికి, రాష్ట్ర ప్రభుత్వానికి వారు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ, సహకార, చేనేతల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ, గృహ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, బూర్గంపాడు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ,తదితరులు ,పాల్గొన్నారు.

## భూసేకరణ పూర్తి చేయండి

### సీఎం రేవంత్‌కు కిషన్‌రెడ్డి లేఖ

తెలంగాణ అభివృద్ధిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాయి. ముఖ్యంగా జాతీయ రహదారుల విస్తరణ, అభివృద్ధి వేగవంతం చేయాలని భావిస్తున్నాయి. ఇప్పటికే అనేక కొత్త రహదారుల నిర్మాణానికి శ్రీకారం చుట్టాయి. మరికొన్ని రహదారుల విస్తరణకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ నేపథ్యంలో

మిగతా 3 లో..

## సీపీఎం ప్రధాన కార్యదర్శిగా ఎంఎ బేబీ

- 85మందితో కేంద్రకమిటీ ఎన్నిక
- 18 మందితో కొత్త పొలిట్‌బ్యూరో నియామకం



ప్రముఖ వామపక్ష పార్టీ సీపీఎం ప్రధాన కార్యదర్శిగా కేరళ మాజీ మంత్రి ఎం.ఎ.బేబీ ఎన్నిక అయ్యారు. తమిళనాడులోని మధురైలో జరిగిన సీపీఎం 24వ మహాసభల్లో ఆయనను పార్టీ కొత్త సారథిగా ఎన్నుకున్నారు. గతేడాది సీతారాం ఏచూరి మృతి చెందిన తరువాత సీపీఎం ప్రధాన కార్యదర్శి పదవి ఖాళీగా ఉంది. దీంతో పార్టీ తాత్కాలిక సమన్వయకర్తగా సీనియర్ నేత ప్రకాశ్ కారాట్ వ్యవహరిస్తూ వచ్చారు. ఈ నేపథ్యంలో మధురైలో జరిగిన సీపీఎం 24వ మహాసభలు నేటితో ముగిశాయి. ఈ మహాసభ 85 మంది సభ్యులతో సీపీఎం పార్టీ కేంద్ర కమిటీని ఎన్నుకుంది. నూతన కేంద్ర కమిటీ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎంఏ బేబీని ఎన్నిక చేసింది. అలాగే 18 మందితో కొత్త పొలిట్‌బ్యూరో సైతం ఎన్నుకుంది. ఈ కేంద్ర కమిటీలో 20 శాతం మంది మహిళలే ఉండటం విశేషం. సీపీఎం ప్రధాన కార్యదర్శి పదవి రేసులో సీనియర్ నేతలు ఎం.ఎ.బేబీ, అశోక్ ధవలే, బి.వి.రాఘవులు,

మిగతా 2 లో..



# కనీసం అవైనా తమిళంలో చేయండి

## డీఎంకే నాయకులపై మోదీ విమర్శలు

## పాంబన్ బ్రిడ్జ్ ప్రారంభించిన ప్రధాని

తమిళనాడుకు కేంద్రం నిధులు పెంచినప్పటికీ కొందరు నిరాశే వ్యక్తం చేస్తున్నారని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. రాష్ట్రానికి రైల్వే ప్రాజెక్టుల కోసం గతంలో కంటే ఏడు రెట్లు నిధులు పెంచామని తెలిపారు. 2014 వరకు రైల్వే ప్రాజెక్టుల కోసం రూ.900 కోట్లు కేటాయిస్తే ఎన్డీఏ ప్రభుత్వం ఒక్క ఏడాదిలోనే రూ.600కోట్లు కేటాయించిందని వెల్లడించారు. రామేశ్వరంలోని పాంబన్ బ్రిడ్జ్ ప్రారంభించిన అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించిన ఆయన, డీఎంకే ప్రభుత్వంపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు. వైద్య విద్యను తమిళ భాషలో అందించాలని, అప్పుడే తద్వారా పేదలకు ప్రయోజనం చేకూరుతుందని రాష్ట్ర ప్రభుత్వానికి ప్రధాని మోదీ సూచించారు. తమిళ భాష, సంస్కృతిని ప్రపంచ నలుమూలలా విస్తరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. కొందరు నేతలు సంతకాలను తమిళంలో చేయకపోవడం పట్ల ప్రధాని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. కనీసం వాటినైనా తమిళంలో చేయాలని విజ్ఞప్తి చేశారు. 21వ శతాబ్దంలో నిర్మించిన ఇంజినీరింగ్ అద్భుతం పాంబన్ వంతెన అని ప్రధాని మోదీ అభివర్ణించారు. ఈ వంతెన ఆధునికీకరణ డిమాండ్ దశాబ్దాల నుంచి ఉందన్నారు. ప్రజలకు రవాణా పరంగానే కాకుండా ఉపాధి, ఆదాయవృద్ధికి కూడా ఇదెంతో ఉపయోగపడనుందని చెప్పారు. తమ ప్రభుత్వం దేశానికే గర్వకారణంగా నిలిచే మూడు వంతెనలు నిర్మించిందని తెలిపారు. "ముంబయిలో సముద్ర వంతెన, జమ్మూకశ్మీర్‌లో చినాబ్ వంతెన, పాంబన్ వంతెనలు అద్భుతమైనవి. ప్రపంచంలో అత్యంత ఎత్తైన వంతెనను చినాబ్ నదిపై, దేశంలో అత్యంత పొడవైన సముద్రపు వంతెనను ముంబయిలో, దక్షిణాదిలో రామేశ్వరం వద్ద వర్టికల్ రైల్వే వంతెనను నిర్మించాం. భారతరత్న


మిగతా 2 లో..

# ట్రంప్ సర్కారుపై భారీ నిరసనలు

- అమెరికావ్యాప్తంగా ఆందోళనలు
- పరిపాలన విధానంపై విమర్శలు


దేశవ్యాప్తంగా ట్రంపు పాలనపై వ్యతిరేకత మిన్నంటుతోంది. అమెరికా అధ్యక్షుడు యంత్రాంగం విధానాలు, నిర్ణయాలపై ఆ దేశవ్యాప్తంగా ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత కొనసాగుతోంది. దీంతో వేలాది మంది ప్రజలు రోడ్లపైకి వచ్చి నిరసన వ్యక్తం చేశారు..

మిగతా 2 లో..



# కలిసి పోరాటం చేద్దాం

### కంచ గచ్చిబౌలి భూముల వివాదంపై కేటీఆర్



- ఎకో పార్క్ పేరిట కప్పిపుచ్చే చర్య
- మా పోరాటం ఇంకా ముగియలేదు!
- అన్ని వర్గాల వారు భాగస్వాములు కావాలని లేఖ

కంచ గచ్చిబౌలి 400 ఎకరాల భూమి సమస్యపైవిద్యార్థులకు కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. మన పోరాటం ఇంకా ముగియలేదు. విద్యార్థులారా, నేను మీతో నిలబడతాను. మీకోసం పోరాటం కొనసాగిస్తాను. ఇందులో జోక్యం చేసుకున్న పర్యావరణవేత్తలకు సెల్యూట్ చేస్తున్నాను. అటవీ భూమి పరిరక్షణ కోసం జరుగుతున్న ఈ పోరాటం ఇంకా ముగియలేదని,

మిగతా 2 లో..

## సంపాదకీయం

### ఆదాయం పెంచుకునే ఎత్తుగడలు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవలే గోల్డ్ కార్డు ఆఫర్ ప్రకటించిన వెంటనే భారీగా స్పందన వస్తోంది. ఆదాయం పెంచుకునేందుకు ట్రంప్ వేసిన ఎత్తుగడలు ఫలిస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న పెట్టుబడి వీసా ఈబీ-5 స్థానంలో గోల్డ్ కార్డు తీసుకురానున్నట్లు వెల్లడించాక పలువురు ఆసక్తి చూపుతున్నారు. 5 మిలియన్ డాలర్లు అంటే సుమారు 44 కోట్లు చెల్లించగలిగే వారికి నేరుగా అమెరికా పౌరసత్వాన్ని ఇస్తున్నారు. ట్రంప్ ప్రకటించిన ఈ గోల్డ్ కార్డుకు అమెరికాలో భారీ స్పందన ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా గోల్డ్ కార్డుకు సంబంధించిన ఫస్ట్ లుక్‌ను అధ్యక్షుడు విడుదల చేశారు. ట్రంప్ చిత్రంతో ఉన్న ఈ గోల్డ్ కార్డును ఎయిర్‌ఫోర్స్ వన్‌లో విలేకరులతో మాట్లాడే సమయంలో చూపించారు. ఈ గోల్డ్ కార్డును 5 మిలియన్ డాలర్లు చెల్లించి ఎవరైనా సొంతం చేసుకోవచ్చని తెలిపారు. అంతేకాదు ఈ గోల్డ్ కార్డును తానే మొదట కొనుగోలు చేసినట్లు ఈ సందర్భంగా అధ్యక్షుడు ప్రకటించారు. రెండో కొనుగోలుదారు ఎవరో తనకు తెలియదని చెప్పారు. ఈ గోల్డ్ కార్డు రెండు వారాల్లో అమ్ముడయిపోతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. పౌరసత్వ కార్డుల ద్వారా వేగంగా జాతీయ ఆర్థిక సంక్షోభాన్ని కొంత వరకు తగ్గించవచ్చన్న అభిప్రాయంలో ట్రంప్ ఉన్నారు. ఈ క్రమంలో ఈబీ-5 ఇమ్మిగ్రెంట్ ఇన్వెస్టర్ వీసా ప్రోగ్రామ్ స్థానంలో గోల్డ్ కార్డు ఆఫర్లను ప్రకటించారు. ఈబీ-5 ప్రోగ్రామ్ ద్వారా అమెరికాలో పెట్టు-బడి పెట్టే విదేశీయులకు గ్రీన్ కార్డు ఇస్తారు. గోల్డ్ కార్డులను అమ్మనున్నామని, 5 మిలియన్ల డాలర్లకే ఆ కార్డును ఇవ్వనున్నట్లు- ట్రంప్ ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రకటించారు. ట్రంప్ ప్రకటనతో ఈ గోల్డ్ కార్డులకు భారీ గిరాకీ ఉన్నట్లు తెలుస్తోంది. కేవలం ఒక్కరోజులోనే ఏకంగా 1,000 గోల్డ్ కార్డులు విక్రయించినట్లు వాణిజ్యశాఖ మంత్రి హోవర్డ్ లుట్నిక్ ఇటీ-వలే వెల్లడించారు. వీటి ద్వారా దాదాపు 5 బిలియన్ డాలర్లు సేకరించినట్లు-తెలిపారు. 'ప్రపంచ వ్యాప్తంగా 37 మిలియన్ల మందికి గోల్డ్ కార్డును కొనుగోలు చేయగల సామర్థం ఉంది. ఒక మిలియన్ మంది వీటిని కొనుగోలు చేస్తారని అధ్యక్షుడు ట్రంప్ భావిస్తున్నారు. వీటిద్వారా 5 ట్రిలియన్ డాలర్లు సేకరించే అవకాశం ఉంది' అని లుట్నిక్ పేర్కొన్నారు. అసలు ఈ గోల్డ్ కార్డు ప్రవేశపెట్టాలన్న ఆలోచన ఎవరిదన్న ప్రశ్నకు బదులిస్తూ.. అధ్యక్షుడు ట్రంప్‌దే అని బదులిచ్చారు. 'పెట్టుబడిదారు జాన్ పాల్సన్‌తో జరిగిన సమావేశంలో ట్రంప్ మదిలో నుంచి వచ్చిన ఆలోచన ఇది. అధ్యక్షుడి ఆలోచనను అమలు చేయడమే నా బాధ్యత. ఇందుకోసం నా వద్ద ప్రణాళిక ఉంది' అని చెప్పుకొచ్చారు. ఇకపోతే అమెరికా వలస విధానాల్ని మరింత కఠినతరం చేస్తూ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు వలసదారులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. స్వదేశానికి వెళ్తే.. తిరిగి అమెరికాకు రానిస్తారా? లేదా? అన్నదానిపై హెచ్1బీ వీసాదారులలో అనుమానాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్ వంటి ప్రఖ్యాత టెక్ కంపెనీలు అప్రమత్తమయ్యాయి. తమ కంపెనీల్లో పనిచేస్తున్న హెచ్1బీ వీసాదారులను అప్రమత్తం చేస్తూ.. దేశాన్ని వీడొద్దని సూచించాయి. మళ్లీ అమెరికాకు తిరిగిరావడానికి అనుమతి ఉంటుందో? లేదోననే అనుమానాలు ఉన్నందున.. ఈ హెచ్చరికలు జారీచేస్తున్నట్టు సదరు కంపెనీలు పేర్కొన్నాయి. అమెరికాను వీడొద్దంటూ ఆయా ఐటీ కంపెనీలు తమ సిబ్బందికి ఇప్పటికే సూచించాయి. దీంతో భారత్ ప్రయాణాన్ని రద్దు చేసుకున్నట్టు పలువురు హెచ్1 బీ వీసాదార్లు చెప్పినట్టు 'వాషింగ్టన్ పోస్ట్' కథనం పేర్కొన్నది. ఒకవేళ చట్టాన్ని మార్చితే, వలసదార్ల పిల్లల పౌరసత్వం అగమ్యగోచరంగా మారేట్టు ఉందని ఒకరు వాపోయారని వార్తా కథనం తెలిపింది. అమెరికా పౌరులు మినహా, మిగతా అందరూ అక్రమ వలసదారులే అన్న భావన అక్కడ నెలకొని ఉందని భారతీయ వలసదారులు చెబుతున్నారు. దీంతో తాము ఎక్కడికి వెళ్లినా అవసరమైన పత్రాలన్నీ వెంట తీసుకెళ్తున్నామని చెప్పారు.

## ట్రంప్ సర్కారుపై భారీ నిరసనలు

పౌర హక్కులు, కార్మిక సంఘాలు ప్రధానంగా ఈ నిరసనల్లో పాల్గొన్నారు. వలసదారులపై కఠినంగా వ్యవహరించడం, భారీగా ఉద్యోగాలను తొలగించడం పై ఈ వ్యతిరేకత ఎక్కువగా కనిపిస్తుంది. ఈ నేపథ్యంలో అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, సలహాదారు అయిన ఎలా మాస్కులపై వ్యతిరేకత శనివారం అమెరికా అంతట నిరసనలు జరిగాయి. పెద్ద సంఖ్యలో నిరసనకారులు ప్లకార్డులతో ప్రదర్శనలు వీధుల్లో ఇచ్చారు. అయితే వేలాది మంది ఫెడరల్ ఉద్యోగులను తొలగించడం, సోషల్ సెక్యూరిటీ అడ్మినిస్ట్రేషన్ ప్రాంతీయ కార్యాలయాలను సైతం మూసివేయడం, వలసదారులను బహిష్కరించడం, లింగమార్పిడి చేసుకున్న వ్యక్తుల రక్షణ లను తగ్గించడం ఇవి ప్రధానంగా నిరసనకారుల్లో వ్యతిరేకతకు కారణం. రాయిటర్స్ ప్రకారం శనివారం వందలాది మంది ప్రజలు డోనాల్డ్ ట్రంప్, మస్కులకు వ్యతిరేకంగా ఇలా ప్రదర్శనలు చేపట్టారు. ప్రధానంగా వాళ్లు 'హాండ్స్ ఆఫ్' అనే ప్లకార్డులను పట్టుకొని తమ నిరసనలు పెద్ద ఎత్తున తెలిపారు.అయితే ఈ నిరసనకారుల్లోని ఓ వ్యక్తి మాత్రం ట్రంప్ విధించిన ఈ సుంకాల వల్ల దేశం నాశనం అవుతుందని తెలిపాడు. ప్రధానంగా పశ్చిమ కూటములు నాశనం చేయడానికి, పుతిన్ చేతిలో కీలుబొమ్మ అయ్యాడు ట్రంప్ కానీ, అది అమెరికాని ఒంటరిగా చేస్తోందని వాపోయాడు. అయితే ఈ శనివారం బెర్లిన్, పారిస్ తో సహా యూరప్‌లోని అనేక నగరాల్లో ప్రదర్శనలు జరిగాయి. జర్మనీలో ఫ్రాంక్ స్పోర్ట్స్ లో జరిగిన ఈ నిరసనల్లో విదేశాల్లో నివసిస్తున్న అమెరికన్ పౌరులు నిరసనలు నిర్వహించారు. ఇక బెర్లిన్ లోని టెస్లా షోరూమ్ ముందు కూడా నిరసన జరిపారు. లండన్ లో కూడా ట్రంపు మాస్కులకు వ్యతిరేకంగా బ్యానర్లతో నిరసనకారులు ప్రదర్శించారు. అంటే యూరోపియన్ దేశాలు కూడా ఈ నిరసనల్లో పాల్గొన్నారు.





## కనీసం అవైనా తమిళంలో చేయండి

మొదటిపేజీ తరువాయి..

అబ్దుల్ కలాం పుట్టిన గడ్డ రామేశ్వరం. టెక్నాలజీ, ఆధ్యాత్మికత కలగలిసిన పుణ్యభూమి" అని మోదీ పేర్కొన్నారు.మరోవైపు, పాంబన్ వంతెన ఆవిష్కరించిన కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ గైర్హాజరయ్యారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియకు సంబంధించి కేంద్రానికి, తమిళనాడు ప్రభుత్వానికి మధ్య వివాదం జరుగుతున్న నేపథ్యంలో ప్రధాని కార్యక్రమానికి సీఎం హాజరుకాకపోవడం గమనార్హం. కొత్త పాంబన్ వంతెనను ప్రధాని మోదీ ప్రారంభించిన సమయంలోనే మరోచోట ఓ కార్యక్రమంలో పాల్గొన్న స్టాలిన్ పాల్గొని ప్రసంగించారు.పార్లమెంటులో రాజ్యాంగ సవరణతో న్యాయమైన డీలిమిటేషన్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రక్రియ విషయంలో రాష్ట్ర ప్రజలకు ఉన్న భయాలను తొలగిస్తానని ప్రధాని హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పార్లమెంటరీ సీట్లలో తమ రాష్ట్ర వాటా శాతంలో మార్పు లేకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.
2001లో అప్పటి ప్రధానమంత్రి వాజ్‌పేయి పాటించిన నిబద్ధతను నిలబెట్టుకోవాలని కేంద్రానికి సూచించారు.
2026 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ అమలు చేస్తే తమిళనాడు, ఇతర దక్షిణాది రాష్ట్రాలు పార్లమెంటులో న్యాయమైన ప్రాతినిధ్యాన్ని కోల్పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. భారత ప్రధాన భూభాగాన్ని రామేశ్వరంతో కలుపుతూ ఆధునిక సాంకేతికతతో నిర్మించిన పాంబన్ వంతెనను ప్రధాని నరేంద్ర మోదీ జాతికి అంకితం చేశారు. ఈ క్రమంలోనే రామేశ్వరం - తాంబరం ప్రత్యేక రైలును ప్రారంభించగా అది కొత్త వంతెన మీదుగా పరుగులు తీసింది.

## కలిసి పోరాటం చేద్దాం

మొదటిపేజీ తరువాయి..

వర్సిటీని ఎక్కడికి తరలించకుండానే అటవీ భూమిని కాపాడుకుందామని హెచ్‌సీయూ విద్యార్థులకు పిలుపునిచ్చారు. తమకు మద్దతు తెలపాలని బీఆర్ఎస్ నేత కేటీఆర్ లేఖ రాశారు. తాను ఓ రాజకీయ నాయకుడిగా కాకుండా సాధారణ పౌరుడిగా, ప్రకృతి ప్రేమికుడిగా అటవీ భూములతో పాటు వన్య ప్రాణులను సంరక్షించుకునేందుకు పోరాటం కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నట్లు లేఖలో రాసుకొచ్చారు. విద్యార్థులు, పర్యావరణ ప్రేమికులు, మేధావులు, జర్నలిస్టులు, ప్రతి పౌరుడు కంచ గచ్చిబౌలి అటవీ భూమిని కాపాడుకునేందుకు చేస్తున్న పోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఆ భూమి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూమి కాదు అని, అలాగనీ అటవీ ప్రాంతానికి చెందిన భూమి కాదని తెలంగాణ ప్రభుత్వం, టీజీఐఐసీ ఇదివరకే పలుమార్లు స్పష్టం చేశాయి. అక్కడ బుల్డోజర్లతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెట్లను తొలగిస్తుందని, అటవీ భూములను నాశనం చేస్తుందని బీఆర్ఎస్, బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్ ను విచారించిన ధర్మాసనం ఆ భూములలో ఎలాంటి చర్యలు తీసుకోకూడదని, అక్కడ ఎలాంటి పనులు చేపట్టవద్దని ఆదేశాలు జారీ చేసింది. నేను ఈ రోజు ఒక రాజకీయ నాయకుడిగా కాదు, ప్రకృతి పట్ల మీకున్న ప్రేమను, మనందరి భవిష్యత్తుపై మీకున్న ఆందోళనను పంచుకునే తోటి పౌరుడిగా ఇది రాస్తున్నారు. కంచ గచ్చిబౌలి అటవీ భూమిని రక్షించడానికి తమ గళం వినిపించిన ప్రతి విద్యార్థి, పర్యావరణవేత్త, జర్నలిస్ట్, ప్రజలు, ప్రతి పౌరుడికి కృతజ్ఞతలు, వారి ప్రయత్నాన్ని మనస్ఫూర్తిగా ప్రశంసిస్తున్నారు. మీ ధైర్యం, నిలకడ, విశ్వాసం మొత్తం దేశానికి స్ఫూర్తినిచ్చాయి. 400 ఎకరాల పచ్చదనాన్ని కాపాడటానికి పోరాడదాం. కంచ గచ్చిబౌలిలోని భూములు 734 జాతుల పుష్పించే మొక్కలు, 220 జాతుల పక్షులు, 15 జాతుల సరీసృపాలు, 10 జాతుల క్షీరదాలకు జీవనాధారం. ఈ భూమి కేవలం ఒక రియల్ ఎస్టేట్ కు కాదు. పర్యావరణ వ్యవస్థ, వాతావరణ మార్పులకు తట్టుకుని ఉన్న ఒక కవచం. భవిష్యత్ తరాలకు ఇది ఎంతో ఉపయోగకరం. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం స్వార్థం, వారి స్వలాభం కోసం పర్యావరణ శ్రేయస్సును పణంగా పెట్టాలని చూడటం నన్ను భాదించింది. అభివృద్ధి ముసుగులో ఈ 400 ఎకరాల అటవీ భూమిని లక్ష్యంగా చేసుకోవడం దురదృష్టకరం. పచ్చని చెట్లను, అటవీ సంపదను నాశనం చేస్తున్నారు. కనుక ఇది అభివృద్ధి కాదు, పురోగతి కాదు, దోపిడీ.ఈ పోరాటంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు ముందున్నారు. ఈ భూములను కాపాడుకోవడానికి శాంతియుతంగా, దృఢ నిశ్చయంతో వారు ఉద్యమాన్ని నడిపించారు. వారి ధైర్యానికి అభినందనలు. ఈ విద్యార్థులతో తమ గొంతులను వినిపించి, భుజం భుజం కలిపి నిలిచిన అనేక మంది కార్యకర్తలు, జర్నలిస్టులు, ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను.ఈ ఉద్యమాన్ని తప్పుదోవ పట్టించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తోంది. విద్యార్థులు, కొందరు తప్పు చేస్తున్నారంటూ దుష్ప్రచారం జరుగుతోంది. సెంట్రల్ యూనివర్సిటీని ఇక్కడి నుంచి వేరే చోటికి మార్చుతామంటూ విద్యార్థులలో భయాందోళన పెంచే ప్రయత్నం మొదలైంది. ఈ పోరాటం నుంచి విద్యార్థుల దృష్టిని మళ్లించడానికి ప్రయత్నించారు. ఇది కేవలం యూనివర్సిటీపై జరిగిన దాడి కాదు. ప్రజాస్వామ్య విలువలు, పర్యావరణంపై జరుగుతున్న దాడి. విద్యార్థులు విలాసాలు అడగడం లేదు. వారికి రాజకీయాలు అవసరం లేదు. వారు కేవలం అడవిని రక్షించాలని, 400 ఎకరాల పచ్చదనాన్ని కాపాడాలని డిమాండ్ చేస్తున్నారు. దాంతో ప్రభుత్వం మొత్తం విశ్వవిద్యాలయాన్ని ఎకో పార్క్‌గా మార్చాలని ప్రతిపాదన చేసింది. భూ ఆక్రమణకు అవకాశం కోసం ఇది మరో కప్పిపుచ్చే చర్యగా అనుమానిస్తున్నాం. విద్యార్థులను పక్కదారి పట్టించడం, మోసపూరితమైన నిర్ణయంగా భావిస్తున్నాం.విద్యార్థులు ఇలాగే ప్రతిఘటిస్తే మొత్తం విశ్వవిద్యాలయం తరలిస్తామని వారిని బెదిరిస్తున్నారు. అసలు ఉనికిలో లేని ఫ్యూచర్ సిటీలో ప్రత్యామ్నాయ భూమిని అందిస్తామని ప్రభుత్వం ప్రతిపాదనలు చేస్తోంది. ఈ ప్రభుత్వం నైతిక విలువలు కోల్పోయి.. ప్రజా సమస్యల కంటే రియల్ ఎస్టేట్ సిండికేట్ లాగా ప్రవర్తిస్తోంది. తెలరాణ ప్రభుత్వ వ్యూహాలను చూసి విద్యార్థులు వెనకడుకు వేయవద్దు. ఐక్యంగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నాను. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ క్యాంపస్ జ్ఞానం, ప్రకృతికి నిలయం. దీన్ని "ఎకో పార్క్" అని ప్రభుత్వం తప్పుదోవ పట్టిస్తోంది. ఇది భూమి గురించి కాదు, మన భవిష్యత్, పర్యావరణం కోసం చేస్తున్న పోరాటం. ఇప్పుడు పోరాటం చేయకపోతే భవిష్యత్తులో మన పిల్లలకు ఏం సమాధానం చెబుతాం. ఈ 400 ఎకరాలను మాత్రమే కాకుండా, మొత్తం విశ్వవిద్యాలయాన్ని కాపాడుకునేందుకు ఉమ్మడిగా ఉద్యమం చేద్దాం. ఈ లక్ష్యానికి బీఆర్ఎస్ పార్టీ కట్టుబడి ఉంది. విశ్వవిద్యాలయానికి ఎటువంటి హాని కలిగించకుండా కంచ గచ్చిబౌలిలోని అటవీ భూమిని రక్షిస్తామని మాటిస్తున్నాం. పర్యావరణాన్ని దెబ్బతీసే ఏ అభివృద్ధి ప్రాజెక్టు రాకుండా చూసుకుంటాం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునఃపరిశీలించుకోవాలి. సుప్రీంకోర్టు ఆదేశాలను గౌరవించాలి. ఈ భూమి వేలాన్ని శాశ్వతంగా ఉపసంహరించుకునే వరకు శాంతియుతంగా, కలిసికట్టుగా పర్యావరణ ఉద్యమాన్ని కొనసాగిద్దామని' తన లేఖలో కేటీఆర్ పేర్కొన్నారు.



## రబ్బర్ స్టాంప్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- పాలనపై రేవంత్ రెడ్డికి పట్టులేదు
- తెలంగాణలో కాంగ్రెస్ పాలన భ్రష్టు పట్టింది
- 6 గ్యారంటీలకు దిక్కులేకుండా పోయింది
- కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శలు

తెలంగాణలో కాంగ్రెస్ పాలన భ్రష్టు పట్టింది. 6 గ్యారంటీలకు దిక్కులేకుండా పోయింది. ముఖ్యమంత్రి రబ్బర్ స్టాంప్‌లా మారారు' అని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర విమర్శలు చేశారు. 'జన్‌పథ్, గాంధీభవన్ ద్వారా పాలనను కొనసాగిస్తున్నారు. మంత్రివర్గంలో ఎవరు ఉండాలనేది కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయిస్తుందనడం విడ్డూరం. మంత్రివర్గ విస్తరణ సీఎం విచక్షణాధికారం. కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయిస్తుందని పీసీసీ అధ్యక్షుడు చెప్పడం సిగ్గు చేటు' అని కేంద్రమంత్రి బండి సంజయ్ ధ్వజమెత్తారు. తెలంగాణను దోచుకుని ఢిల్లీ పెద్దలకు కప్పం కడుతున్నారని రేవంత్ రెడ్డి పాలనపై బండి సంజయ్ తీవ్ర ఆరోపణలు చేశారు. 'పాలనపై రేవంత్ రెడ్డికి పట్టులేకుండా పోయింది. హెచ్‌సీయూ భూముల వ్యవహారమే ఇందుకు కారణం. కాంగ్రెస్ అవినీతి పాలనను అంతం చేయాల్సిన సమయం ఆసన్నమైంది' అని గుర్తుచేశారు. హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ ఒక్కటై మజ్లిస్‌ను గెలిపించాలనుకుంటున్నాయని తెలిపారు. హైదరాబాద్‌ను మజ్లిస్‌కు అప్పగించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటీపడుతున్నాయని ఆరోపించారు. దేశ ద్రోహ పార్టీ మజ్లిస్.. దేశభక్తి పార్టీ బీజేపీ అని కేంద్ర మంత్రి బండి సంజయ్ అభివర్ణించారు. హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో దేశద్రోహ పార్టీకి, దేశభక్తి పార్టీకి మధ్య జరుగుతున్న ఎన్నికలుగా బండి సంజయ్ ప్రకటించారు. ఎవరి పక్షాన నిలబడి ఓటేస్తారో... హైదరాబాద్ కార్పొరేటర్లు, ఓటర్లు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. సిద్ధాంతం కోసం పనిచేసే బీజేపీ అభ్యర్థి గౌతమ్ రావు గెలుస్తారనే నమ్మకం



ఉందని విశ్వాసం వ్యక్తం చేశారు. బీజేపీని ఓడించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎన్నడో కుమ్మక్కయ్యాయని విమర్శించారు.
'చెన్నైలో డీలిమిటేషన్ సభకు రెండు పార్టీలు కలిసే హాజరయ్యాయి. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ఆ రెండూ కలిసే ఓటేశాయి' అని బండి సంజయ్ వివరించారు. '45 ఏళ్లుగా బీజేపీ అనేక ఒడిదొడుకులు, అవమానాలను అధిగమించిన పార్టీ బీజేపీ. వేలాది మంది కార్యకర్తల బలిదానాలు, లక్షలాది మంది పోరాటాలతో అధికారంలోకి వచ్చిన పార్టీ బీజేపీ. జాతీయ భావజాలం, సిద్ధాంత బలమే బీజేపీ ఈ స్థాయికి చేరింది' అని వెల్లడించారు. 'చిట్టచివరి వ్యక్తులకు సంక్షేమ ఫలాలు అందించాలన్న దీన్ దయాళ్ ఆశయాలను కొనసాగిస్తున్నాం. మోదీ పాలనలో భారత్ ఆర్థిక ప్రగతిలో అద్భుత ఫలితాలను కనబరుస్తోంది. అభివృద్ధి, సంక్షేమంలో దేశం దూసుకుపోతోంది' అని బండి సంజయ్ తెలిపారు. కేంద్ర సంక్షేమ పథకాలను పూర్తిగా తెలంగాణలో అమలు చేయడం లేదని ఆరోపించారు. అన్ని రాష్ట్రాలను సమాన దృక్పథంతో చూస్తూ అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వం మోదీదే అని చెప్పారు.

## నీటి వాటాలపై తేల్చుకునేందుకు సిద్ధమైన తెలంగాణ

మొదటిపేజీ తరువాయి..

ఆరోపణల నేపథ్యంలో, కృష్ణా ట్రిబ్యునల్‌లో గట్టిగా వాదనలు వినిపించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది వైద్యనాథన్‌తో భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్వయంగా చర్చలు జరిపారు. హైదరాబాద్‌లోని జలసౌధలో జరిగిన ఈ సమావేశంలో నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. ఏప్రిల్ 15, 16, 17 తేదీల్లో సుప్రీంకోర్టులో జరగనున్న విచారణలో తెలంగాణ తన వాదనను బలంగా వినిపించేందుకు వ్యూహాలు రచిస్తోంది. ఉమ్మడి రాష్ట్రం విడిపోయిన తర్వాత కూడా నీటి పంపకాల విషయంలో స్పష్టత రాకపోవడంతో, తెలంగాణ ప్రభుత్వం ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణిస్తోంది.కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటాపై ఏపీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని తెలంగాణ ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలోనే న్యాయపరంగా పోరాడి తమ హక్కులను కాపాడుకోవాలని తెలంగాణ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. సుప్రీంకోర్టులో సీనియర్ న్యాయవాది వైద్యనాథన్ తన వాదనలతో ఏపీ వాదనలకు దీటుగా బదులిస్తారని తెలంగాణ ధీమాగా ఉంది.

## తెలంగాణ సర్కార్ పెట్టుబడుల వేట

మొదటిపేజీ తరువాయి..

కోసం ఎవరి దగ్గరకైనా వెళ్తా.. ఎన్ని పర్యటనలైనా చేస్తానంటున్న సీఎం రేవంత్ రెడ్డి%ౌ% మరో టూర్ ఫిక్స్ చేసుకున్నారు. ఏప్రిల్ 16వ తేదీ నుంచి జపాన్‌లో పర్యటించబోతున్నారు. తెలంగాణకు పెట్టుబడులే లక్ష్యంగా 6 రోజుల పాటు జపాన్‌లో పర్యటిస్తారు. కొత్త సాంకేతిక పరిజ్ఞానంతో పాటు ఏఐ ఆధారిత అభివృద్ధిపై అధ్యయనం చేయనున్నారు. అలాగే జపాన్‌లో తొలిసారిగా నిర్వహించబోయే ఒసాకా ఇండస్ట్రియల్ ఎక్స్ పోలో పాల్గొంటారు రేవంత్‌రెడ్డి. ఈ ఎక్స్ పోలో భారత ప్రభుత్వానికి కేటాయించిన పెవిలియన్‌లో తెలంగాణ ప్రభుత్వ స్టాల్‌ను ఏర్పాటు చేయనున్నారు. టైమ్ స్లాట్ ప్రకారం తెలంగాణకు రెండ్రోజులపాటు అవకాశం ఉంటుంది. ఆ రెండ్రోజులు పారిశ్రామికవేత్తలతో సమావేశమై తెలంగాణలో పెట్టుబడి అవకాశాలను వివరిస్తారు. పలు ఒప్పందాలు కూడా చేసుకునే అవకాశం ఉంది. జపాన్ పర్యటనకు సీఎం రేవంత్‌తో పాటు మంత్రి శ్రీధర్‌బాబు, పలువురు ప్రభుత్వ అధికారులు వెళ్లనున్నారు. ఇటు హైదరాబాద్‌లో జరిగిన ఇండియా-లాటిన్ అమెరికా-కరీబియన్ కంట్రీస్ బిజినెస్ కాంక్లేవ్‌లో పలు అంతర్జాతీయ సంస్థలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చాయి. పెట్టుబడులను ఆకర్షించేలా %మీవీజు% పాలసీ ఉండటంతో%ౌ% 6 సంస్థలు పెట్టుబడులకు ముందుకొచ్చాయన్నారు ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు. పెట్టుబడులే లక్ష్యంగా దూసుకెళ్తోంది తెలంగాణ ప్రభుత్వం. రానున్న ఆరు నెలలు పెట్టుబడులే పెట్టుబడులంటోంది.

## సీపీఎం ప్రధాన కార్యదర్శిగా ఎంఏ బేబీ

మొదటిపేజీ తరువాయి..

బృందా కారాట్, మహమ్మద్ సలీం పేర్లు ప్రముఖంగా వినిపించాయి. అయితే పార్టీలోని ఓ వర్గం ఆలిండియా కిసాన్ సభ (ఏఐకేఎస్) అధ్యక్షుడైన అశోక్ ధవలేకు మద్దతు ఇచ్చినట్లు సమాచారం. 1954లో కేరళలోని ప్రాక్కుళంలో పి.ఎం.అలెగ్జాండర్, లిల్లీ అలెగ్జాండర్



దంపతులకు ఎం.ఎ.బేబీ జన్మించారు. విద్యార్థి దశలోనే కేరళ స్టూడెంట్స్ ఫెడరేషన్ (ప్రస్తుతం ఎస్ఎఫ్ఐ)లో చేరికతో రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐలలో పలు స్థాయిల్లో పోరాటాలు చేశారు. పార్టీలో చాలా చురుగ్గా పనిచేశారు. 1986 నుంచి 1998 వరకు రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. ఆ తర్వాత కుందర నియోజకవర్గం నుంచి 2006 నుంచి 2016 వరకు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఈ క్రమంలోనే 2006 నుంచి 2011 వరకు కేరళ విద్యాశాఖ మంత్రిగా సేవలందించారు. 2012 నుంచి సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడిగా కొనసాగుతూ వచ్చారు. ఎంఏ బేబీకి భార్య బెట్టీ లూయిస్, తనయుడు అశోక్ బెట్టీ నెల్సన్ ఉన్నారు.

## అన్నదానం ప్రారంభించిన డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధారాణి పుల్లారెడ్డి

కోదాడ ఏప్రిల్ 6 (సాక్ష్యం)

లక్కవరం గ్రామంలో శ్రీరామ నవమి సందర్భం గా బుర్రా బ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి ఆదివారం



ప్రారంభించడం జరిగింది. మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్రా సుధారాణి పుల్లారెడ్డి, మాజీ సింగల్ ఎండో చైర్మన్ బుర్రా నరసింహారెడ్డి, అదేవిధంగా మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి , సీనియర్ నాయకులు కొండపల్లి వాసు,డేగ కొండయ్య, బాబు నాయక్,మాజీ సర్పంచి కూరపాటి భూపతి ఉప సర్పంచ్ ఎస్కే కబీర్ సాహెబ్ మాజీ ఎంపీటీసీ కర్న అనూష భాస్కర్ దేవరపల్లి కోటి రెడ్డి బుర్రా గోవింద రెడ్డి, బుర్రా బస్వి రెడ్డి, ఉప్పునూరి వెంకటరెడ్డి కర్నాటి రాజమోహన్ రెడ్డి ఆళ్ల సురేందర్ రెడ్డి కూరపాటి అచ్చయ్య ఎస్ కే నాగుల్ మీరా సాహెబ్,మిరియాల దుర్గా, పాలపాటి ఏసోబు పిల్లి నాగేశ్వరావు, కర్నాటి లచ్చిరెడ్డి ,కత్రం వీరారెడ్డి, వెంకట రామి రెడ్డి, వాక పుల్లారెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా చౌటుప్పల్ లో రాముల వారి కళ్యాణం

### హాజరైన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి - లక్ష్మీ దంపతులు

చౌటుప్పల్, ఏప్రిల్ 6 (సాక్ష్యం): చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణలో శ్రీ రామనవమి సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో రాముల వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా వేద పండితుల మంత్రోచ్చారణలతో ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి - లక్ష్మి దంపతులు పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి, కన్యాదానం చేశారు.

అంతకుముందు దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో స్వామి వారి ఎదుర్కోలు కార్యక్రమం నిర్వహించారు. కళ్యాణ మహోత్సవం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో

మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు - సంధ్య దంపతులు, దేవస్థానం అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి,సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, డాక్టర్ రావుల మాధవరెడ్డి, పబ్బు రాజు గౌడ్, చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, దేవస్థానం ధర్మకర్తలు కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, గుర్రం వెంకటేశం, వరకాల వెన్నెల రవి గౌడ్, తూర్పాటి నరసింహ, పుర ప్రముఖులు సుర్వి నర్సింహా గౌడ్, మోగుదాల రమేష్ గౌడ్, బాబా షరీఫ్, గుజ్జుల సురేందర్ రెడ్డి, మంచి కంటి భాస్కర్ గుప్తా, దాచేపల్లి ప్రకాష్, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, సంద గళ్ళ సతీష్, బోడిగ బాలకృష్ణ గౌడ్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, సామిడి రాఘవ రెడ్డి , ఉ





డుగు మల్లేష్ గౌడ్, కామిశెట్టి శైలజ భాస్కర్, సందగళ్ళ విజయ సతీష్ గౌడ్, బాల్యం వెంకటాచలపతి, తాడూరి పరమేష్, మునుకుంట్ల జంగయ్య గౌడ్, పాశం రామాంజనేయులు, బొబ్బిళ్ళ రాజేందర్, బొబ్బిళ్ళ కాళేశ్వర్, దాడి సురేందర్ రెడ్డి, నల్ల పర్వతాలు యాదవ్, తొర్పునూరి నరసింహ గౌడ్, చింతల తిరుమలరెడ్డి, వనం ధనుంజయ, బడుగు శ్రీరాములు, బడుగు బాలరాజు, గోశిక బాల నరసింహ, గోశిక రవి, గోషిక నరసింహ, వేద పండితులు పెద్ది సుధాకర్ శర్మ, పెద్ది కిషోర్ శర్మ, రోహిత్ మిశ్రా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## భూసేకరణ పూర్తి చేయండి

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణం విషయంలో కేంద్ర మంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణం కోసం భూసేకరణ వేగవంతం చేయాలని కోరారు. తెలంగాణలో రహదారులతోపాటు విమానాశ్రయాల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసిన విషయాన్ని లేఖలో ప్రస్తావించారు. తెలంగాణలో 2,500 కి.మీ మేర జాతీయ రహదారులు విస్తరణకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ప్రస్తుతం మరో 2,500 కి.మీ రహదారుల ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. అలాగే రీజినల్ రింగ్ రోడ్డు కాకుండా, రూ. 12,619.27 కోట్ల అంచనా వ్యయంతో 691.52 కిలోమీటర్ల పొడవున 16 జాతీయ రహదారులు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం 1,550.529 హెక్టార్ల భూమి అవసరం కాగా, ఇప్పటి వరకు 904.097 హెక్టార్ల భూమిని మాత్రమే సేకరించారు. మిగిలిన భూసేకరణ త్వరగా పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ ఇదివరకే లేఖలు రాసిన విషయాన్ని కిషన్ రెడ్డి గుర్తుచేశారు. దాదాపు 66 సంవత్సరాల కాలంలో తెలంగాణ ప్రాంతం అంతటా మొత్తం 2,500 కి.మీ రహదారులు నిర్మించారని, గత 10 సంవత్సరాలలో మోదీ ప్రభుత్వం జాతీయ రహదారులను 2,500 కి.మీ నుండి 5,000 కి.మీకి రెట్టింపు చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం 33 జిల్లాలలో కొత్తగా ఏర్పడిన జిల్లాలతో సహా, వాటిలో 32 జిల్లాలను జాతీయ రహదారులతో అనుసంధానించిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి దక్కుతుందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత, ఈ 11 సంవత్సరాలలో, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా జాతీయ రహదారులను నిర్మించింది రూ. 1,20,000 కోట్లకు పైగా ఖర్చు చేసినట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత, ఈ 11 సంవత్సరాలలో, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రూ. 1,20,000 కోట్లకు పైగా ఖర్చుతో జాతీయ రహదారులను నిర్మించిందని కిషన్ రెడ్డి తెలిపారు. ఇది ఆయా ప్రాంతాల సామాజిక, ఆర్థిక, పారిశ్రామిక పురోగతికి ఎంతో దోహదపడిందన్నారు. అంతేకాకుండా, అనేక ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలు తొలగిపోయాయి. రోడ్డు ప్రమాదాలు చాలా వరకు తగ్గాయి. కొత్తగా ఏర్పడిన జిల్లాలతో సహా రాష్ట్రంలోని మొత్తం 33 జిల్లాల్లో, వాటిలో 32 జిల్లాలను జాతీయ రహదారులతో అనుసంధానించిన ఘనత ప్రధానమంత్రి మోదీకే దక్కుతుందని కేంద్ర మంత్రి తెలిపారు.అదేవిధంగా, రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రస్తుతం నిర్మిస్తున్న జాతీయ రహదారులకు అవసరమైన భూమిని సకాలంలో సేకరించి అందిస్తే, కేంద్ర ప్రభుత్వం సంబంధిత రహదారి ప్రాజెక్టులను నిర్ణీత సమయంలో పూర్తి చేయడం సాధ్యమవుతుందని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు.

## జయ పాఠశాలలో ఘనంగా కన్వొకేషన్ వేడుకలు

కోదాడ ఏప్రిల్ 6 (సాక్ష్యం)

పట్టణంలోని జయ పాఠశాలలో కన్వొకేషన్ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కస్పాండెంట్ జయ వేణుగోపాల్ మాట్లాడుతూ విద్యార్థులు




చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. జయ పాఠశాల విద్యార్థులు జిల్లా, రాష్ట్ర, దేశస్థాయిలో ప్రతిభ కనబర్చి పేరు ప్రతిష్టలు తీసుకొస్తున్నారని కొనియాడారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతక కార్యక్రమాలు అలరించాయి. డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతి, ప్రధానోపాధ్యాయులు చిలువేరు వేణు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు ప్రభుత్వ ఉపాధ్యాయుడు మృతి

కోదాడ ఏప్రిల్ 6 (సాక్ష్యం):



కోదాడ మండల పరిధిలోని మంగళ్ తండ గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు ధారావత్ బాలాజీ (52) ఆదివారం మధ్యాహ్నం మద్యం సేవించిన అనంతరం ఇంట్లో మంచంపై కూర్చొని సిగిరెట్ వెలిగించాడు. మద్యం మృత్తులో స్పృహ తప్పాడు. సిగిరెట్ మంచంపై పడేయడంతో క్షణాల్లోనే మంటలు అంటుకొని బాలాజీకి వ్యాపించాయి. భార్య పిల్లలు పండుగ సందర్భంగా పుట్టింటికి వెళ్ళడంతో ఒంటరిగా ఉన్న బాలాజీ మద్యంమత్తులో ఉండడం వలన రక్షించుకోలేక మంటల్లో కాలిపోయాడు. పరిసర ప్రాంత ప్రజలు గుర్తించి కుటుంబీకులకు సమాచారం అందించారు. మృతుడి భార్య శైలజ ఫిర్యాదు రకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు.

# అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం..



మొదటిపేజీ తరువాయి..

కళ్యాణమూర్తులను ఊరేగింపుగా కళ్యాణ వేదిక వద్దకు తీసుకొచ్చారు. అనంతరం స్వామివారికి ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దంపతులు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు.

కళ్యాణ క్రతువులో తిరుకల్యాణానికి సంకల్పం పలికి చూర్ణికను పఠించిన అనంతరం వేద మంత్రోచ్చరణాలు మారు మ్రోగుతుండగా జీలకర్ర, బెల్లం మిశ్రమాన్ని సీతారాముల శిరస్సుపై ఉంచారు. జగత్ కల్యాణ శుభ సన్నివేశాన్ని కనులారా వీక్షించి భక్తులు తన్మయత్వం పొందారు. లోకమంతా వేయికళ్లతో ఎదురుచూసిన సీతమ్మవారి మెడలో శ్రీరామచంద్రుడు మాంగళ్యధారణ చేశారు.




సర్వవిఘ్నాన శాంతికి విశ్వక్సేన ఆరాధన నిర్వహించారు. ఆ తర్వాత కల్యాణానికి ఉపయోగించే సామాగ్రికి సంప్రోక్షణ తర్వాత రక్షా బంధనం నిర్వహించి యోక్త్రధారణ చేశారు. 12 దర్భలతో ప్రత్యేకంగా అల్లిన తాడును సీతమ్మవారి నడుముకు అలంకరించారు. యోక్త్రధారణ చేయడం ద్వారా గర్భస్త దోషాలు తొలుగుతాయని చెబుతారు. సీతారాములకు రక్షాబంధనం కట్టి స్వామి గృహస్త ధర్మం కోసం యజ్ఞోప వితరణ చేసి, కన్యావరుణ నిర్వహించి తాంబూలాది సత్కారాలు అందించారు. శ్రీరాముడికి సీతమ్మ తగిన వధువని పెద్దలు నిర్ణయించి ఇరువంశాల గోత్రాలు పఠించారు. స్వామివారి పాదప్రక్షాళన చేసి మహాదానాలు సమర్పించారు. భక్త రామదాసు సమర్పించిన పచ్చల హారం సహా పలు అభరణాలను స్వామి, అమ్మవారికి అలంకరించారు.కల్యాణ వైభవాన్ని చాటిచెప్పేలా జగదభిరాముడు మూడుముళ్లు వేసిన క్షణాన ముల్లోకాలు మురిశాయి. లక్షలాది సంఖ్యలో తరలివచ్చిన భక్తుల రామ నామస్మరణ మధ్య ఆ జగదభిరాముడు జానకమ్మను మనువాడాడు.రాముడు దోసిట తలంబ్రాలు నీలపురాసులుగా జానకి దోసిట తలంబ్రాలు మనిమాణిక్యాలై సాక్ష్యాత్కరించిన వేళ మిథిలా మైదానం భక్తి పారవశ్యంలో మునిపోయింది. కల్యాణ కాంతులతో కళకళలాడిన పురుషోత్తముడికి నేడు పుష్కర సామ్రాజ్య పట్టాభిషేక మహోత్సవం జరగనుంది.

అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దంపతులు,ఉప ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, దేవాదాయశాఖ. మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర రెవెన్యూ గృహ, సమాచార శాఖల మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ శాఖ, జౌళి సహకార శాఖల మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీమతి శాంతి కుమారి, మధ్య ప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నరహరి, నల్గొండ, మహబూబాబాద్ పార్లమెంటు



సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, పోరిక బలరాం నాయక్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, భద్రాచలం, పినపాక, సత్తుపల్లి, వైరా, ఇల్లందు, కొత్తగూడెం శాసనసభ్యులు, దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరి శైలజా రామయ్యర్, కమిషనర్ శ్రీధర్ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వారికి దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలు మేళతాళాలతో స్వాగతం పలికారు.కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించడానికి వచ్చే భక్తులకు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ నేతృత్వంలో జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. కలెక్టర్ ఉదయం 5 గంటలకు సెక్టార్ కు చేరుకుని సెక్టార్ లో ఏర్పాట్లను పర్యవేక్షించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. వేడిమి దృష్ట్యా భక్తులు ఇబ్బందులు. పడకుండా మిథిలా స్టేడియం చల్లదనంగా ఉ



ండేవిధంగా మిస్ట్ ఫాగ్ఏర్పాటు చేశారు. ఎస్పీ రోహిత్ రాజు నేతృతంలో పోలీస్ యంత్రాంగం పట్టిష్ట బందో బస్తు ఏర్పాట్లు చేసింది.ఈ వేడుకల్లో తెలంగాణ హై కోర్ట్ జడ్జి జస్టిస్ సూరేపల్లి నంద, ఏపి హై కోర్టు జడ్జి కృష్ణ మోహన్, ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల జడ్జీలు రాజ గోపాల్, వసంత్ పాటిల్ , అధిక సంఖ్యలో భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి 45వ వ్యవస్థాపక దినోత్సవం

చౌటుప్పల్ ఏప్రిల్ 6 (సాక్ష్యం):

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని 40, 41, 42, 44 బూతులలో బిజెపి శక్తి కేంద్రాల ఇంచార్జ్ కాసుల వెంకటేష్, ఆధ్వర్యంలో ఆదివారం భారతీయ జనతా పార్టీ 45వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పార్టీ జెండా ఎగురావేసారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేస్తూ మీఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రమణగొని శంకర్, మున్సిపాలిటీ అధ్యక్షులు కడారి కల్పన, నాయకులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, అనమోని రాజేష్, మార్గం స్వామి, ఉడుగు వెంకటేష్ గౌడ్, దాసోజు బిక్షమాచారి, కడారి ఐలయ్య, కట్ట కృష్ణ, బుడ్డ సురేష్, శేఖర్ రెడ్డి, శ్రీశైలం, మల్లయ్య, సంజీవ, అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబానికి బియ్యం అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడవెల్లి సోం మల్లయ్య

పాలకుర్తి, ఏప్రిల్ 06: (సాక్ష్యం న్యూస్):

పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ల జనహిత కార్యక్రమాల స్పూర్తితో పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు ఎడవెల్లి సోమ మల్లయ్య ముందుకు సాగుతున్నారు. మృతుడు గాయల మధు కుటుంబానికి మండల కేంద్రంలోని ఎస్ సి కాలనీ కి చెందిన గాయల మధు అనారోగ్యంతో గత నెల 25 తేదీన మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవెల్లి సోం



మల్లయ్య ఆదివారం మధు కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కిలోల బియ్యం అందించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మృతుడి భార్య రాజేశ్వరి, అక్కలు బావలు ఎర్ర యాకయ్య , యాకమ్మ , మచ్చ నాగయ్య, మంజుల, గుగ్గిళ్ళ ఆనంద్, కవిత, కాంగ్రెస్ పార్టీ నాయకులు (రిటైర్డ్)డాక్టర్ గద్దల యాకసోమయ్య, ఎడవెల్లి సుభాష్, ఎడవెల్లి వెంకటేశ్వర్లు, ఎడవెల్లి సునీల్ మహాజన్, బైరు భార్గవ్, కమ్మగాని నాగయ్య, పెనుగొండ రమేష్, పన్నీరు వెంకన్న, అంజిరావు, ఎడవెల్లి పురుషోత్తం, కొంగరి రాములు, రెహమాన్, బిజ్జాల సోమన్న, బొబ్బల శ్రీనివాస్,ఆకుల నాగరాజు, కత్తుల రాం చందర్, గాంధారి రమేష్, గాయాల ఎల్లయ్య, ఎడవెల్లి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

MANAPPURAM HOME FINANCE LTD.

**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**

ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్

CIN : U65923K12010PIC039179

**రిజిస్టర్డ్ కార్యాలయం:** IV/470A (OLD) W/638A (కొత్త) మణప్పురం హౌస్ వలపాడ్ త్రిస్సూర్, కేరళ 680567
**కార్పొరేట్ కార్యాలయం:** మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, మూడవ అంతస్తు, యూనిట్ నం. 301 నుండి 315, ఎ వింగ్, 'కనాకియ వాల్ స్ట్రీట్', అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబై-400093, మహారాష్ట్ర. **ఫోన్ నంబర్:** 022-66211000, **వెబ్‌సైట్:** www.manappuramhomefin.com

**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కోసం)

అయితే, దిగువ సంతకందారు **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** (MAHOFIN) యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ *[యాక్ట్], 2002 (54 ఆఫ్ 2002) మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13(12) మరియు రూల్ 9 కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ, నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని మరియు దానిపై వర్తించే వడ్డీతో సహా తిరిగి చెల్లించాలని రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలను కోరుతూ **డిమాండ్ నోటీసు** జారీ చేశారు. రుణగ్రహీత పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, కింద సంతకందారు పైన పేర్కొన్న *[యాక్ట్] నియమాలలోని నిబంధన 9తో చదవబడిన సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను వినియోగించి, ఇక్కడ వివరించిన ఆస్తిని **సింబాలిక్** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడుతోంది. ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాము మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు క్రింద పేర్కొన్న విధంగా సంబంధిత ఆస్తులకు మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ఛార్జీకి లోబడి ఉంటాయి:

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ రుణగ్రహీత పేరు/లోన్ అకౌంట్ నంబర్ / బ్రాంచ్ | ఇంట్రెస్ట్ క్రియేట్ చేయబడిన సెక్యూర్డ్ అసెట్‌కు సంబంధించి వివరణ | డిమాండ్ నోటీసు పంపిన తేదీ & బకాయి మొత్తం | స్వాధీనతా తేదీ |
|---|---|---|---|---|
| 1 | దుబ్బాక కనకమ్మ అజయ్ కుమార్ దుబ్బాక /MHL01090032063/ కరీంనగర్ | జగిత్యాల జిల్లాలోని కొడిమ్యాల మండలంలోని తిప్పాయ్‌పల్లి గ్రామంలో ఉంది, పి.ఓ. కొడిమ్యాల, కరీంనగర్, తెలంగాణ, పిన్: 505501 లోని ఇం.నం. 2-44/1,తిన్ షెడ్ ప్లింత్ ఏరియా 328.50 చదరపు అడుగులు మొత్తం ఏరియా 293.22 చదరపు గజాలు (లేదా) 245.16 చదరపు మీటర్లు, తూర్పు-బొడ్డు వినోద్ ఇల్లు, పడమర-గుడిసె రాములు ఇల్లు, దక్షిణం-రోడ్డు, ఉత్తరం-దుబబాక లచ్చయ్య ఇల్లు. | 31-12-2024 & రూ.542575/- | 02-04-2025 |
| 2 | వేముల లక్ష్మి వేముల రమేష్ రాజు సూర /MHL01110022196/ Thirumala Talies X Road | రామడుగు గ్రామం, సిరికొండ మండలం, నిజామాబాద్-జిల్లా, ఎస్ఆర్ఓ-భీమ్‌గళ్, పి.ఓ. సిర్కొండ, నిజామాబాద్, తెలంగాణ, పిన్: 503165 ఇల్లు ఉన్న జి.పి. నం. (2-162) మొత్తం సైట్ ఏరియా = (40-6" X 22-3")-(901.12) చదరపు అడుగులు లేదా-(100.12) చదరపు గజాలు - లేదా (83.71) చదరపు మీటర్లు పైకప్పు (315.79) చదరపు అడుగులు బిల్టప్ ఏరియా, తూర్పు-వేముల రాజేశ్వర్ యొక్క ఓపెన్ ప్లేస్, పడమర-సిరికొండ నుండి కామారెడ్డి మెయిన్ రోడ్, దక్షిణం-కంబైన్డ్ వే, ఉత్తరం-రాజకిషన్ ఇల్లు. | 20-12-2024 & రూ.512754/- | 02-04-2025 |
| 3 | రాజం శిరీష రాజం శ్రీకాంత్ /NHL01110029495/ Thirumala Talies X Road | ముత్తైకోట గ్రామంలో ఉంది మదుల్వాయి హామ్లెట్, గ్రామ పంచాయతీ కింద, హవేలి ఘన్‌పూర్ మండలం, (జిల్లా)-మెదక్, మెదక్, పి.ఓ. మెదక్, మెదక్, తెలంగాణ, పిన్: 502110 ఇం.నం. 2-32/B/A, మొత్తం వైశాల్యం 630.00 చదరపు అడుగులు లేదా 70.00 చదరపు గజాలు 58.52 చదరపు మీటర్లకు సమానం ఆర్‌సిసి గది & ఓపెన్ ప్లేస్. తూర్పు-రాజం ఆనంద్ యొక్క ఇల్లు, పడమర--జి.పి. ప్రధాన రహదారి, దక్షిణం-Sayry, ఉత్తరం-Sayry | 20-12-2024 & రూ.241293/- | 02-04-2025 |

తేది : 7 ఏప్రిల్ 2025
ప్రదేశం : తెలంగాణ

సం/-
అధీకృత అధికారి,
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

## మన్నె ఆత్మీయ బంధువులందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు

సాక్షం న్యూస్, సదాశివపేట:
సంగారెడ్డి జిల్లాలో మన్నె ఆత్మీయ బంధువులందరికీ శ్రీ రామ నవమి శుభాకాంక్షలు ఈరోజు కస్బాగ్ పొసంపల్లి ,మండలం, చౌటకూర్,సంగారెడ్డి,జిల్లాలో మీటింగ్ ఏర్పాటు చేసుకోవడం జరిగింది మన్నె వారి ప్రాముఖ్యత ఐక్యత మన జనాభాను లెక్కించడంలో ప్రభుత్వం



సరిగ్గా లెక్కించలేకపోయారు అని పెద్దలు చెప్పడం జరిగింది.
అందులో భాగంగా గ్రామ కమిటీ వేసుకోవడం జరిగింది. కమిటీ సభ్యుల వివరాలు ఈ. మల్లేశం బి. నాగరత్నం లక్ష్మనయాదగిరి, సుధాకర్ ధనరాజ్ శంకర్ సుధాకర్ రంగయ్య రాములు శివకుమార్ శ్రీనివాస్,సతీష్,భిక్షపతిలింగంగోపాల్ శ్రీనివాస్ యాదగిరి ఈ సత్యనారాయణ గా నియమించడం జరిగింది. ఈ సమావేశంలో డిబుద్ధైయ్యమన్నె వెంకట్ మన్నె భీమ్ రావు బాలరాజు మన్నె శ్రీనివాస్ పాల్గొన్నారు.

## శ్రీరామనవమి కళ్యాణ వేడుకలు

సాక్ష్యం న్యూస్ సదాశివపేట
సంగారెడ్డి జిల్లాలోఅనంతసాగర్ రామాలయంలో జగదభిరాముడి కళ్యాణం: కొండాపూర్ రాములోరి కళ్యాణం అంగరంగ వైభవంగా సాగింది. ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా కొండాపూర్ మండలంలోని అనంతసాగర్ రామాలయంలో అభిజిత్ లగ్నంలో జగదేకవీరుడు శ్రీరాముడు జగన్మాత సీతాదేవికి కళ్యాణ మహోత్సవాన్ని



రుత్విక్ ల మంత్రో చరణల మధ్య వైభవంగా జరిపారు అశేష భక్తజన సందోహం మధ్య సీతాదేవినీ శ్రీరామచంద్రు డు మంగళ సూత్రాలు ధరించి పరిణయం ఆడాడు. కళ్యాణం లో తలంబ్రాలు పోసి భక్తులు పులకించిపోయారు అదేవిధంగా తొగర్పల్లిలోని హనుమాన్ దేవాలయంలో సైదాపూర్ గిర్మాపూర్ హనుమాన్ దేవాలయంలో మారేపల్లి లక్ష్మీనారాయణ మందిరం లో శ్రీరామ కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. సాయంత్రం గ్రామాల్లో శ్రీరాముని శోభయాత్ర పల్లకి సేవ నిర్వహించారు. సీతారాముల కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున ఆలయాలకు తరలివచ్చారు.

## వైభవంగా సీతా రామయ్య కళ్యాణం

సాక్ష్యం (పాపన్నపేటఏప్రిల్ 6):
పాపన్నపేటలో ఆదివారం శ్రీరామనవమి వేడుక ఘనంగా





జరిగింది. విశ్వనాథం శర్మ ఇంటి నుండి పాతూరు వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు పల్లకీ లో సీతా రామయ్య స్వామి ఊరేగింపు కన్నుల పండువగా సాగింది. వివిధ పూలతో సుందరంగా అలంకరించిన పాతూరు వెంకటేశ్వర ఆలయంలో సీతా రాముల కళ్యాణం కన్నుల పండువగా సాగింది. ఈ కళ్యాణ కార్యక్రమంలో భాగంగా ఏడుపాయల వనదుర్గమ్మ దేవస్థానం నుండి అర్చకులు శంకర్ శర్మ,సిబ్బంది సూర్య శ్రీనివాస్ గౌడ్ పట్టు వస్త్రాలు సమర్పించారు. గ్రామానికి చెందిన తూర్పు రాజారాం అలివేణి దంపతులు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి సీతా రామయ్య స్వామిని దర్శించుకున్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో భగవద్గీత పంపిణీ

ఖానాపురం ఏప్రిల్ 6 ( సాక్ష్యం న్యూస్ ) : ఖానాపురం మండలం రాగపేట గ్రామానికి చెందిన బూత్ అధ్యక్షులు రాసూరి రంజిత్ బీజేపి మండల అధ్యక్షులు రాధారపు అశోక్ చేతుల మీదుగా శ్రీరామనవమి సందర్భంగా భగవద్గీతను ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. ఈసందర్భంగా మండల అధ్యక్షులు రాధారపు అశోక్ మాట్లాడుతూ ప్రతీ భారతీయుడి ఇంటిలో విధిగా పూజ గది ఉండాలి పూజ గదిలో భగవద్గీత ఉండాలని సూచించారు. ప్రతీ ఒక్కరూ ఏదో ఒక సమయంలో విలుచేసుకొని విధిగా భగవద్గీతను చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుడిపూడి రాధాకృష్ణ కలకోటి సహదేవ్ ఈసం లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## సన్న బియ్యం పంపిణీ చరిత్రలోనే నిలిచిపోయే పథకం

జనగామ జిల్లా బ్యూరో
సాక్ష్యం న్యూస్ :





జనగామ జిల్లా గోపరాజుపల్లి గ్రామంలో ఆదివారం రోజున కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో జనగామ జిల్లా మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్. సూచన మేరకు. జనగామ మండల అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి ప్రభుత్వం చేపట్టిన రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణి కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనగామ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలరాజు గౌడ్. డివిజన్ సేవాదళ్ అధ్యక్షులు దాసరి శేఖర్ మండల కిసాన్ సెల్ అధ్యక్షులు తోటపల్లి రాజి రెడ్డి గార్లు. మరియు వివిధ గ్రామాల గ్రామ అధ్యక్షులు. మన గోపిరాజుపల్లి గ్రామ అధ్యక్షులు కడకంచి కొమురయ్య యూత్ అధ్యక్షులు వరిమడ్ల వెంకటేష్. గ్రామ బీసీ సెల్ అధ్యక్షులు దాసరి సురేష్ యాదవ్. లింగాల వెంకట్రాంరెడ్డి. పిడుగు రమేష్. గూడెల్లి కృష్ణ రెడ్డి. బస్సా ప్రవీణ్ రెడ్డి. నరుండ్ల సిద్దులు. మ్యాకల సిద్దులు. పిడుగు సుదర్శన్. గునిగంటి కిష్టయ్య. ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు. గ్రామ ప్రజలు మండల నాయకులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భూ కబ్జా కు పాల్పడుతున్న ఎంపీ కడియం కావ్య భర్త నజీర్

### స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో
( సాక్ష్యం న్యూస్ ) :
హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం దేవనూరు గ్రామంలో ఇనుపరాతి గుట్టల అడవులను 2000 ఎకరాల భూమిని కడియం శ్రీహరి అల్లుడు, ఎంపీ కడియం కావ్య భర్త నజీర్ భూ కబ్జా కు పాల్పడుతున్నట్లు తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ఆరోపించారు. హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం దేవనూరు గ్రామంలో కడియం శ్రీహరి అల్లుడు ఎంపీ కడియం కావ్య భర్త నజీర్ బుల్డోజర్లు ఉపయోగించి అడవిని నాశనం చేస్తున్న విషయాన్ని తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ఆ అడవి వద్దకు వెళ్లి ఆ స్థలాన్ని పరిశీలించారు.
ఈసందర్భంగా డాక్టర్ రాజయ్య మాట్లాడుతూ ధర్మసాగర్ మండలం ముప్పారం దేవునూరు వేలేరు మండలం దామెర సరిహద్దులో ఇనుప రాతి గుట్టలలో హనుమకొండ జిల్లాకు ఏకైక అడవి ఉంది. ఈ అడవిని 1967లోనే దాదాపు 3950 ఎకరాలు రిజర్వ ఫారెస్ట్ గా గుర్తించారు.
ఈ విషయం గురించి 6 నెలలు ముందే నేను మాట్లాడడం జరిగింది,కడియం శ్రీహరి ఎమ్మెల్యే అయిన తరువాత ఆయన బిడ్డ ఎంపీ కడియం కావ్య భర్త నజీర్ బినామీల పేరుతో రెండువేల ఎకరాలు అక్రమంగా దోచుకోవడానికి అధికారులను వాడుకొని ఇప్పటికే బుల్డోజర్లు పెట్టి అడవిని నరికేస్తూ, కబ్జా చేయడానికి పనులను ప్రారంభించారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. 4వేల ఎకరాలలో సగ భాగం 2 వేల



ఎకరాలు బినామీల పేరుతో కలెక్టర్ పై తీవ్ర ఒత్తిడి తీసుకొని వచ్చి కబ్జా చేస్తున్నారని విమర్శించారు. దీనిపై సమగ్ర విచారణ జరపాలి మరి ముఖ్యంగా ఇందులో కలెక్టర్ కూడా ప్రమేయం ఉందన్నారు. సిట్టింగ్ జడ్జి చేత సమగ్ర విచారణ జరిపించాలని లేకపోతే బీ అర్ ఎస్ పార్టీ ఈ అడవుల విషయంలో న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. మళ్ళీ బీ అర్ ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాత ఈ అటవీ స్థలాన్నీ ఎవరు కొన్నా , అన్యాక్రాంతం చేసిన మళ్ళీ వెనక్కి తీసుకొని ఫారెస్ట్ కి అప్పగించడం జరుగుతుందన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించిన ఇద్దరు మంత్రులు ఒకరు అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ ఇక్కడ నుండే ఉండడం ,మరొకరు సీతక్క కూడా అడవిలోనే పెరగడం వారిని ఏమాత్రం పట్టించుకోకుండా కడియం శ్రీహరి అహంకారంతో కలెక్టర్ పై ఒత్తిడి తీసుకొచ్చి బినామీల పేర్లతో ఈ అడవి నంత దోచుకోవాలని చూస్తున్నారని విమర్శించారు. హనుమకొండ కలెక్టర్ ప్రభుత్వ భూములకు పరిరక్షణగా ఉండాలి కానీ ప్రజాప్రతినిధుల చేతిలో కీలుబొమ్మగా ఉండకూడదన్నారు. ఇదివరకే ఆరు నెలల క్రితమే ఈ విషయం గురించి నేను మాట్లాడడం జరిగింది. ముప్పారం సర్వే నెంబర్లు 212 నుండి 216 వరకు మరియు దేవనూరు 403 నుండి 404 సర్వే నెంబర్లు. ఒక వేల రెవెన్యూ శాఖకు సంబంధించిన సర్వే నెంబర్లు ఉంటే అవి అడవికి అవతల ఉంటాయని వన్య సంరక్షణ అధికారులు చెపుతున్నారని తెలిపారు. ఆడవి లోపల ఎటువంటి రెవెన్యూకు సంబంధించిన సర్వే నెంబర్లు ఉ ండవన్నారు. మరొక్క సారి సర్వే చేసి రెవెన్యూ నెంబర్లు అడవికి బయటే చూపించాలి. అడవిలోకి పోతే ఊరుకోం. ప్రధాన ప్రతి పక్షంగా దీర్ఘకాల పోరాటం చేసి అడవి భూములు కాపాడుతాం అని హెచ్చరించారు.

## ఘనంగా బీజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నర్సంపేట ఏప్రిల్ 6
( సాక్ష్యం న్యూస్ ) :
వరంగల్ జిల్లా నర్సంపేట



పట్టణంలోని 24వ వార్డులో ని చిలువేరు అన్వేష్ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీజేపీ 46వ ఆవిర్భవ దినోత్సవ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి బిజెపి జెండాను ఎగరవేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా రాణా మాట్లాడుతూ చిట్టచివరి పేదల సంక్షేమమే లక్ష్యంగా అంత్యోదయ విధానంతో ఏకాత్మక మానవతావాదం ఆచరణగా ఆర్థిక , సాంస్కృతిక జాతీయవాదమే సిద్ధాంతంగా సర్వస్పర్శి – సర్వవ్యాపిగా దేశవ్యాప్తంగా నలుమూలల విస్తరించి వికసిత్ భారత్ నిర్మాణమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలన్నారు. దేశహితం కోసం పనిచేస్తున్న ప్రతియొక్క కార్యకర్తకి, నాయకులకు మద్దతుదారులకు భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ (ఆవిర్భావ దినోత్సవ నియోజకవర్గ కన్వీనర్ ) కట్ల రామచంద్రారెడ్డి , రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నర్సింహారాములు , నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ , బీజేపీ జిల్లా ఉ పాధ్యక్షులు రేసు శ్రీనివాస్ , యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్ , నర్సంపేట ఆవిర్భావ దినోత్సవ కన్వీనర్ కూనమల్ల పృథ్వీరాజ్ , కో- కన్వీనర్లు సామల ప్రవీణ్ కుమార్ , ఘౌటం నిశాంత్ , జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల రామ్ చందర్ , గంగిడి మహేందర్ రెడ్డి , సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్ , శీలం సత్యనారాయణ , మహిళా మోర్చా నర్సంపేట పట్టణ అధ్యక్షులు మార్త సంధ్యారాణి , కందగట్ల నాగరాజు పొనుగోటి రవీంద్ర చారి , వల్లాజీ నరేందర్ , ఠాకూర్ శివాన్జల్ సింగ్ , కాసుల నాగేంద్రబాబు , ముత్యాల శ్రీనివాస్ , తప్పెట్ల సతీష్ , చేను నరేష్ , సాయి , చిలుక కుమార్ , ఎస్టి మోర్చా నాయకులు రాజేందర్ , బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా నిర్వహించిన సీతారాముల కళ్యాణం

మల్కాజ్గిరి, అల్వాల్ ఏప్రిల్ 6
(సాక్ష్యం న్యూస్):
అల్వాల్ సర్కిల్ వెంకటాపురం లాస్ట్ బస్ స్టాప్ దగ్గర శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో నిమ్మ మధుసూదన్ రెడ్డి, ఇందిరా దంపతులు పాల్గొని స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రములు సమర్పించి కళ్యాణం లో పాల్గొన్నారు. వేద పండితులు, పెద్ది శశిధర్ శర్మ పంతులు ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు కాలనీవాసులు, పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి కళ్యాణం తిలకించి, ప్రసాదములు స్వీకరించారు. అంతరం ఆలయ కమిటీ వారు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



## రంగ రంగ వైభవంగా రాములోరి కళ్యాణం

ఖానాపురం ఏప్రిల్ 6 (సాక్ష్యం న్యూస్ ) :
ఖానాపురం మండలంలో పలు గ్రామాలలో శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. అశేష భక్త జనులతో రామనామ స్మరణతో మారుమోగింది. ఖానాపురం ,ధర్మరావుపేట ,ఆశో క్ నగర్ ,రంగాపురం , రాగంపేట ,బుధరావుపేట ,మంగళావారిపేట తదితర గ్రామాలలో శ్రీ సీతారాముల కల్యాణం నిర్వహించారు. ఖానాపురం ,రంగాపురంలో మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రంగాపురం శ్రీ కోదండరామాలయంలో దుగ్యాల పాపారావు పద్మ ఆధ్వర్యంలో జరిగిన శ్రీ సీతారాముల కల్యాణంలో పాల్గొన్న పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రకాష్ రావు బత్తిని



శ్రీనివాస్ రామస్వామి ఎస్ ఐ రఘుపతి సిబ్బంది ఎర్రబెల్లి శ్రీనివాస రావు మాధవి , బలరామ్ రావు మమత , పొద్దుటూరి వాసు రమ , పులి నర్సయ్య దంపతులు , తక్కలపెల్లి బాబురావు శ్రీదేవి , మాచర్ల గోవర్ధన్ కవిత , మిరాల సోమయ్య సుభద్ర , కోమాండ్ల నారాయణ రావు భవాని , తక్కల్లపెల్లి వేణుగోపాల్ రావు పిండి కుమార్ బత్తిని వెంకటేశ్వర్లు వెంగళ శ్రీను రాకేశ్హాకొమ్మాలు క్రిష్ణారావు రోహిత్ కత్తిబాబు కుమారస్వామి యాగ్నికులు సంపన్ముడుంబై రామానుజాచార్యులు , శ్రీకరచార్యులు ఆలయ ప్రధానార్చకులు కోటేశ్వర శర్మ , నాగతేజ శర్మ , రవితేజ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా మందిరం శ్రీరామనవవి సీతారాములుకళ్యాణం ఉత్సవాలు ఘనంగా వేడుకలు

సాక్ష్యం న్యూస్ సదాశివపేట:
సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో సాయిబాబా మందిరంలో శ్రామాలయంలో జగదభిరాముడి కళ్యాణం రాములోరి కళ్యాణం అంగరంగ వైభవంగా సాగింది. ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా రామాలయంలో





లగ్నంలో జగదేకవీరుడు శ్రీరాముడు జగన్మాత సీతాదేవికి కళ్యాణ మహోత్సవాన్ని మంత్రో చరణల మధ్య వైభవంగాజరిపారు. భక్తజన సందోహం మధ్య సీతాదేవినీ శ్రీరామచంద్రు డు మంగళ సూత్రాలు ధరించి పరిణయం కళ్యాణం లో తలంబ్రాలు పోసి భక్తులు పులకించిపోయారు. అదేవిధంగా సాయిబాబా మందిర%శీ% లో శ్రీరామ కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. సీతారాముల కల్యాణాన్ని తిలకించేందుకు ఆలయకమిటీ అర్చకులుభక్తులు పెద్ద ఎత్తున ఆలయాలకు తరలివచ్చారు.

## రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలీ

సాక్ష్యం (పాపన్నపేట ఏప్రిల్ 6):
ఆదివారం కలెక్టర్ పాపన్నపేట మండలం రామాలయం గుడి దగ్గర



ఉన్న పౌరసరఫరాల శాఖ మండల్ లెవెల్ స్టాక్ పాయింట్ (గోడౌన్) ను పరిశీలించారు. గోడౌన్ లో నిల్వ ఉన్న బియ్యం నాణ్యతలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అంగన్వాడి సెంటర్స్, హాస్టల్స్ సరఫరా చేసే బియ్యం, రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ సంబంధిత వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు, రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ కు సరిపడే బియ్యం , స్టాక్ ఉండే విధంగా సివిల్ సప్లై శాఖ ద్వారా చర్యలు తీసుకుంటామన్నారు. స్టాక్ రిజిస్టర్, డెలివరీ రిజిస్టర్ రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై మండల లెవెల్ స్టాక్ పాయింట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారాముల స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల అనుపమ సంజీవరెడ్డి రెడ్డి దంపతులు

బినారాయణఖేడ్ నియోజకవర్గం ఏప్రిల్ 6( సాక్ష్యం న్యూస్ )



నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని అతిపురాతన సుప్రసిద్ధ దేవాలయం రామందిర్ లో ఈరోజు శ్రీరామనవమి సందర్భంగా జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలకు హాజరై శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల అనుపమ సంజీవరెడ్డి రెడ్డి దంపతులులిఅనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందుగా ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశరు శ్రీరామచంద్ర స్వామి వారిని ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడవాలని అన్నారు మరియు అతి పురాతనమైన రామాలయ నిర్మాణానికి 50 లక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగిందని అలాగే కంగ్టి శ్రీ సిద్దేశ్వర స్వామి వారి ఆలయానికి మరియు కళ్యాణ మండపానికి మరియు బోరంచ గ్రామ



సంగమేశ్వర ఆలయ నిర్మాణానికి మరియు అనంతసాగర్ గ్రామంలో శ్రీ సంగమేశ్వర స్వామి ఆలయ నిర్మాణనికి కూడా నిధులను మంజూరు చేయించి ఆలయాల నిర్మాణాలకు కృషి చేస్తున్నాం అని అన్నారు
గతం లో ఏ నాయకుడు కూడా దేవాలయాల గురించి కానీ ఆలయ నిర్మాణల గురించి కానీ పట్టించుకోలేదు అని ఎమ్మెల్యే అన్నారు కానీ నేను మాత్రం తెలంగాణ ప్రభుత్వం ఎండోమెంట్ డిపార్ట్మెంట్ ద్వారా దేవాలయాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు తదనంతరం శ్రీ సీతారాముల స్వామి వారి ఆశీస్సులు నారాయణఖేడ్



నియోజకవర్గ ప్రజలపై చల్లని చూపు ఉండాలని ఎమ్మెల్యే స్వామి వారిని వేడుకున్నారు తరువాత శ్రీ కరణ్ గజేంద్రం మహారాజ్ ప్రవచనాన్ని విని వారి ఆశీస్సులు తీసుకున్నారు అనంతరం ఆలయ ప్రధాన అర్చకుని ఎమ్మెల్యే దంపతులను సన్మానించారు
ఈ కార్యక్రమంలో వారితోపాటు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు ఆనంద్ స్వరూప్ శెట్కర్ మున్సిపల్ మాజీ చైర్మెన్, దారం శంకర్ సెట్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, వివేకానంద మాజీ కౌన్సిలర్,పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ,ఆకాష్ పాటిల్ మనూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, హనుమాన్లు సెట్, అశోక్ రెడ్డి %జూఖుఎం% ఛైర్మెన్, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## తన జీవితమంతా కార్మికుల హక్కుల కోసం పోరాడిన మహనీయులు బీ.టి రణదీవే

**సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు.. వెంకటేశ్వర్లు శ్రీనివాస్**
**సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షుడు బీ.టీ రణదీవే వర్ధంతి**

సాక్ష్యం న్యూస్ ఏప్రిల్ 06 తొర్రూరు ప్రతినిధి:
కార్మికు ఉద్యమ నేత సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షులు కామ్రేడ్ బిటి రణదీవే తన జీవితమంతా కార్మికుల హక్కుల కోసమే పోరాడిన మహోన్నత వ్యక్తి



అని.. వారి ఆశయ సాధన కోసం కార్మికులంతా సంఘటితంగా ఉద్యమించాలని సిఐటియు తొర్రూరు మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్ లు పిలుపునిచ్చారు. ఆదివారం బీటీ రణదీవే 35వ వర్ధంతి సందర్భంగా తొర్రూరు సిఐటియు కార్యాలయంలో మండల కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ బీ.టి రణదీవే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం కార్మికుల హక్కుల కోసం పోరాడిన మహనీయులు చూపిన బాటలో అసంఘటిత కార్మికులంతా ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని... పోరాటాలతోనే తమ హక్కులను సాధించుకోవడం సాధ్యపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, బొమ్మనబోయిన కుమార్, రామకృష్ణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

సాక్ష్యం న్యూస్ ఏప్రిల్ 06 దంతాలపల్లి ప్రతినిధి :
స్థానిక మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహ సమీపంలో బిజెపి డోర్నకల్ నియోజకవర్గ కన్వీనర్ పూర్ణ చందర్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పార్టీ నాయకుల నడుమ ఘనంగా



నిర్వహించారు. కార్యక్రమం లో భాగంగా పూర్ణ చందర్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి భారత్ మాతాకీ జై, జై బిజెపి అనే నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు భరత్,దాసరి మురళి, ధర్మారపు వెంకన్న, చిన్నాల ప్రవీణ్, రాని రెడ్డి, దిలీప్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారాములను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే దంపతులు

నారాయఖేడ్ ఏప్రిల్ 6( సాక్ష్యం న్యూస్ )
నారాయణఖేడ్ పట్టణంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలకు హాజరై సీతారామచంద్రస్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు తీసుకున్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి



భూపాల్ రెడ్డి మరియు వారి సతీమణి మహా రెడ్డి జయశ్రీ రెడ్డి అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు మాజీ ఎమ్మెల్యే దంపతులను శాలువాతో సన్మానించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.
ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, నాయకులు మాధవరావు పటేల్, దత్తుకురుమ, సంతోష్ కురుమ, రాములు, అంజి,లక్ష్మణ్ నాయక్ తదితరులు ఉన్నారు.

## సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం

నేరడుగోమ్ము, ఏప్రిల్ 6 (సాక్ష్యం) :
నేరడుగోమ్ము మండలం తిమ్మాపురం గ్రామంలో పేదలకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఎమ్మెల్యే బాలు నాయక్. ఆదేశానుసారం. గ్రామంలో సన్న బియ్యం కార్యక్రమం గ్రామ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా సన్న బియ్యం తీసుకున్న రేషన్ కార్డు లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి. ఎమ్మెల్యే బాలు నాయక్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో. బసవ రెడ్డి. సురేందర్ రెడ్డి.నోముల వెంకటయ్య. బోడ యాదయ్య. ఎస్కే పాషా. పంబల పర్వతాలు . గడ్డం వెంకటయ్య. గ్రామ ప్రజలు నాయకులు పాల్గొన్నారు.



# ప్రజారంజక పాలకుడు శ్రీరాముడు

**ఎమ్మెల్యే వేముల వీరేశం**
**అంగరంగ వైభవంగా శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం**
**శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు**

చిట్యాల ఏప్రిల్ 06(సాక్ష్యం):
శ్రీ రాముని దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని నకిరేకల్





శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు చిట్యాల పట్టణంలో శివాలయంలో శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించిన శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణము ఆయన పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే దంపతులు మాట్లాడుతూ అనంతరం శ్రీ సీతారాముల దీవెనలతో ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని,ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని సకల గుణ సంపన్నుడు శ్రీరాముడు.రామచంద్రుడికి ఎన్ని కష్టాలు ఎదురైనా ఏనాడూ ధర్మం వీడలేదని,అబద్ధం ఆడలేదు.ప్రజారంజక పాలకుడు శ్రీరాముని జీవితం తరతరాలకు ఆదర్శనీయమని,ఆ జానకీ వల్లభుడి ఆశీస్సులు ప్రజలందరిపై సదా ఉండాలని కోరుకుంటూ అందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం ఆలయ అర్చకులు వాసుదేవ శర్మ అర్చకత్వంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.కళ్యాణ మహోత్సవంలో భక్తులు పాల్గొని శ్రీరామ నామస్మరణం తో ఆలయ ప్రాంగణాలు మారుమ్రోగాయి.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, శివాలయం చైర్మన్ రంగ వెంకన్న, కనకదుర్గ దేవాలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు,జడల చిన్న మల్లయ్య ఎద్దులపూరి కృష్ణ,తెరేటుపల్లి హనుమంతు,వనమా వెంకటేశ్వర్లు, ఇమ్మడి వెంకటేశ్వర్లు,ఎస్ కే ఇబ్రహీం, దాసరి వెంకన్న,దేశపాక రాజేష్, అమ్మరోజు మదన్,తదితరులు పాల్గొన్నారు. చిట్యాల మండలం పేరపల్లి గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతా రామచంద్ర స్వామి ఆలయంలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా కన్నుల పండగ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంతటి వెంకటేష్ గౌడ్, చైర్మన్ బూరుగు సత్తయ్య గౌడ్, డైరెక్టర్లు బూరుగు శివ గౌడ్,అంతటి యాదగిరి గౌడ్,అంతటి నరసింహ గౌడ్,అంతటి కిరణ్,వరుకుప్పల సుందర్,అంతటి మల్లేష్ గౌడ్, గుండు నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ గుంటి రఘునాథ స్వామి ఆలయంలో కనుల పండుగగా రాములోరి కళ్యాణం

**కళ్యాణ మహోత్సవానికి పోటెత్తిన జనం**
**కళ్యాణాన్ని తిలకించి తరించిపోయిన భక్తజనం**
**ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం**
**కళ్యాణం ఘనంగా జరిపించిన వేద పండితులు పవన్ ఆచార్యులు, నల్ల చక్రవర్తుల రాఘవాచార్యులు**

కోదాడ ఏప్రిల్ 6 (సాక్ష్యం):
కోదాడ పట్టణంలోని అనంతగిరి రోడ్డులో శ్రీ గుంటి రఘునాథ స్వామి ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ



మహోత్సవం ఆదివారం భక్తజన సందోహం లో కన్నుల పండుగగా నిర్వహించారు. కళ్యాణాన్ని తిలకించడానికి కోదాడ పరిసర ప్రాంతాల నుండి భక్తులు పోటెత్తారు. వేద పండితులు పవనాచార్యులు నల్ల చక్రవర్తుల రాఘవాచార్యుల వేదమంత్రోచ్చారణల నడుమ శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని భక్తులు తిలకించి ధన్యులయ్యారు. కళ్యాణం అనంతరం భక్తులకు దాతల సహకారంతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త గునుగుంట్ల రంగయ్య, వే నేపల్లి శ్రీనివాసరావు, ఆధారప మధు ఈవో చలపతి సలహాదారులు ఎస్ఎస్ రావు ఉన్నారు.

## శ్రీరామనవమి ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం దంపతులు

**అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం**
**త్వరలో పిల్లాయిపల్లి కాలువ ద్వారా తాళ్ల వెల్లంల చెరువును నింపుతాం**

చిట్యాల ఏప్రిల్ 06(సాక్ష్యం)బీ
చిట్యాల మండలం తాళ్లవెల్లంల గ్రామంలో



శ్రీరామనవమి సందర్భంగా శ్రీ శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పుష్ప దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ రెండు మూడు రోజుల్లో అధికారులతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసి పిలాయిపల్లి కాలువ ద్వారా తాళ్ల వెల్లంల చెరువును నింపుతానని తెలిపారు. తాళ్ల



వెల్లంల నుండి కిష్టాపురం వరకు తాళ్ల వెల్లంల నుండి నుండి ఇప్పర్తి వరకు రోడ్డు ఏర్పాటుకు అధికారులతో సమావేశం నిర్వహించి రోడ్డు నిర్మిస్తామని తెలిపారు. కార్యక్రమంలో తాళ్ల వెల్లంల మాజీ సర్పంచ్ వడ్డేపల్లి శ్రీశైలం,మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ,మాజీ ఎంపీటీసీ వడ్డేపల్లి లక్ష్మయ్య,బోడ స్వామి,అద్దేల లింగారెడ్డి,అద్ధెల నర్సిరెడ్డి,చికిలం మెట్ల సైదులు,శివ,జనగం అంజయ్య గౌడ్,శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

చిట్యాల ఏప్రిల్ 06(సాక్ష్యం):
భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చిట్యాల పట్టణంలో కనకదుర్గ ఆలయ సెంటర్లో బిజెపి జెండా ఆవిష్కరణ చేసిన



పట్టణ అధ్యక్షులు గుండాల నరేష్ అనంతరం మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ పేదవాడి గుండెల్లో ఉంటుంది నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు మాస శ్రీనివాస్,చికిలంమెట్ల అశోక్,కన్నబోయిన మహాలింగం యాదవ్,పల్లె వెంకన్న,జయరావు రామకృష్ణ,ఈడుదుల మల్లేష్, కందాటి చంద్రారెడ్డి,దామరోజు నాగరాజు,పాలకూరి వెంకటేష్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**పిఎసిఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు**

కోదాడ ఏప్రిల్ 6(సాక్ష్యం):
ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి అని ఎర్రవరం పిఎస్సిఛ్ చైర్మన్ నల్లజల శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం కోదాడ పిఎసిఎస్ పరిధిలోని ఎర్రవరం రామలక్ష్మి పురం బీ కీయ తండా, గ్రామాలలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. దళారులను నమ్మి మోసపోవద్దు అని రైతులకు సూచించారు.
వానకాలంపంటలకు రైతులకు 500 రూపాయలుబోనస్ 100% రైతులు ఖాతాలోవారి జమ అయినది,తెలిపారు,ప్రభుత్వ పథకాలను రైతులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలోవైస్ చైర్మన్ సుభాష్ రెడ్డి, భాషా బోయిన భాస్కర్ డైరెక్టర్లు గుగులోతు రవి, సుదర్శన్ మందారి శీను, అన్నం రవీందర్ రెడ్డి, వీరేపల్లి సత్యం వెంకటేశ్వర్లు నల్లజాల గోవర్ధన్ రామారావు సి ఓ లు తదితరులు పాల్గొన్నారు



## కన్నుల పండుగగా శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం

చిట్యాల ఏప్రిల్ 06(సాక్ష్యం):
చిట్యాల పట్టణము నేరడ గ్రామంలో శ్రీ ఆండాళ్ శ్రీ అల్వార్ల సహిత శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానంలో 58వ శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంగా సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా ఆలయ అర్చకులు అర్చకతత్వంలో నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో భక్తులు



అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ నామ నామస్వరనతో ఆలయ ప్రాంగణాలు మారుమ్రోగాయి. ఈ సందర్భంగా 1997.98సంవత్సరం సంబంధించిన పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పవర్ ప్లేలో కీలక వికెట్లు కోల్పోయాం

## చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్

బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్ వైఫల్యం తమ ఓటమిని శాసించిందని చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్



అన్నాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో శనివారం జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా విఫలమైన చెన్నై సూపర్ కింగ్స్ 25 పరుగుల తేడాతో చిత్తయ్యింది. ఈ మ్యాచ్ అనంతరం తమ ఓటమిపై స్పందించిన రుతురాజ్ గైక్వాడ్.. పవర్ ప్లేలోనే కీలక వికెట్లు కోల్పోవడం తమ విజయవకాశాలను దెబ్బతీసిందన్నాడు. బౌలింగ్‌లోనూ 15-20 పరుగులు అదనంగా ఇచ్చినట్లు అంగీకరించాడు.

ఢిల్లీ బౌలర్లు అసాధారణ ప్రదర్శనతో తమ పతనాన్ని శాసించారని కొనియాడాడు. పరిస్థితులకు తగ్గట్లు బౌలింగ్ చేసి తమను దెబ్బ తీసారని తెలిపాడు. పవర్ ప్లేలో అతి జాగ్రత్తగా బ్యాటింగ్, బౌలింగ్ చేస్తుండటంతోనే హ్యాట్రిక్ పరాజయాలను ఎదుర్కొన్నామని అభిప్రాయపడ్డాడు. 'గత మూడు మ్యాచ్‌ల్లో మాకు ఏది కలిసి రాలేదు. మెరుగయ్యేందుకు మేం ప్రయత్నిస్తున్నా.. మాకు ఆశించిన ఫలితం దక్కడం లేదు. పవర్ ప్లేలోనే మేం కీలక వికెట్లు కోల్పోయాం. ఇదే మా పతనాన్ని శాసించింది. ఇది మేం



ఆందోళన చెందాల్సిన విషయమే. బౌలింగ్‌లో కూడా మేం విఫలమవుతున్నాం. 15-20 పరుగులు అదనంగా ఇస్తున్నాం. లేదంటే పవర్ ప్లేలోనే ఎక్కువ వికెట్లు కోల్పోతున్నాం. మా బలహీనతలను అధిగమించేందుకు ప్రయత్నిస్తున్నాం.

కానీ ఫలితం దక్కడం లేదు. పవర్ ప్లేలో మేం అతి జాగ్రత్తగా బ్యాటింగ్ చేయడంతో పాటు బౌలింగ్ చేస్తుండటం మాకు నష్టం కలిగిస్తోంది.సమష్టిగా రాణించాల్సిన అవసరం ఉంది. పవర్ ప్లేలోనే కీలక వికెట్లు కోల్పోతుండటంతో గెలవాలనే ఇంటెంట్ చూపించలేకపోతున్నాం. ఈ మ్యాచ్‌లోనూ మేం విజయానికి చాలా దూరంగా నిలిచాం. ఒక్క బ్యాటర్ మాత్రమే క్రీజులో నిలిచిపోయాడు. ఢిల్లీ క్యాపిటల్స్ అద్భుతంగా బౌలింగ్ చేసింది. పిచ్ కండిషన్స్‌ను అద్భుతంగా ఉపయోగించుకుంది. శివమ్ దూబే బ్యాటింగ్ చేస్తున్నప్పుడు మూమెంటమ్ లభిస్తుందని ఆశించాం. కానీ అలా జరగలేదు.'అని రుతురాజ్ గైక్వాడ్ చెప్పుకొచ్చాడు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 183 పరుగులు చేసింది. కేఎల్ రాహుల్(51 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్స్‌లతో 77) హాఫ్ సెంచరీతో రాణించగా.. అభిషేక్ పోరెల్(20 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 33), ట్రిస్టన్ స్టబ్స్(11 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్‌తో 22 నాటౌట్) దూకుడుగా ఆడారు. చెన్నై సూపర్ కింగ్స్ బౌలర్లలో ఖలీల్ అహ్మద్(2/25) రెండు వికెట్లు తీయగా.. రవీంద్ర జడేజా, నూర్ అహ్మద్, మతీష పతీరణ తలో వికెట్ పడగొట్టారు.

# హైదరాబాద్ పరాజయాల పరంపర

ఐపీఎల్ 2025 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ పరాజయాల పరంపర కొనసాగుతోంది. వరుసగా నాలుగో మ్యాచ్‌లోనూ ఆరెంజ్ ఆర్మీ



ఓటమిపాలైంది. గుజరాత్ టైటాన్స్ ఉప్పల్ వేదికగా ఆదివారం జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ 7 వికెట్ల తేడాతో చిత్తయ్యింది. మరోసారి పేలవ బ్యాటింగ్ సన్‌రైజర్స్ కొంపముంచింది. లోకల్ భాయ్ మహమ్మద్ సిరాజ్(4/17)కెరీర్ బెస్ట్ పెర్ఫామెన్స్‌తో సన్‌రైజర్స్ పతనాన్ని శాసించాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 152 పరుగులు చేసింది. నితీష్ కుమార్ రెడ్డి(34 బంతుల్లో 3 ఫోర్లతో 31), హెన్రీచ్ క్లాసెన్(19 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్‌తో 27) టాప్ స్కోరర్లుగా నిలవగా.. ప్యాట్ కమిన్స్(9 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 22 నాటౌట్) మెరుపులు మెరిపించాడు. గుజరాత్ టైటాన్స్ బౌలర్లలో మహమ్మద్ సిరాజ్(4/17) నాలుగు వికెట్లతో సన్‌రైజర్స్ హైదరాబాద్ పతనాన్ని శాసించాడు. ప్రసిద్ధ్ కృష్ణ, సాయి కిషోర్ రెండేసి వికెట్లు తీసాడు. అనంతరం గుజరాత్ టైటాన్స్ 16.4 ఓవర్లలో 3 వికెట్లకు 153 పరుగులు చేసి గెలుపొందింది. శుభ్‌మన్ గిల్(43 బంతుల్లో 9 ఫోర్లతో 61 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో రాణించగా.. వాషింగ్టన్ సుందర్(29 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లతో 49), షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్(16 బంతుల్లో 6 ఫోర్లు,

సిక్స్‌తో 35 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడారు. సన్‌రైజర్స్ బౌలర్లలో మహమ్మద్ షమీ(2/28) రెండు వికెట్లు తీయగా.. ప్యాట్ కమిన్స్ ఓ వికెట్ పడగొట్టాడు.స్వల్ప లక్ష్యచేధనకు దిగిన గుజరాత్ టైటాన్స్‌కు ఆశించిన శుభారంభం దక్కలేదు. ఆరంభంలోనే సాయి సుదర్శన్(5)ను మహమ్మద్ షమీ పెవిలియన్ చేర్చాడు. ఆ మరుసటి ఓవర్‌లోనే జోస్ బట్లర్(0)ను ప్యాట్ కమిన్స్ డకౌట్ చేశాడు. దాంతో మ్యాచ్ హోరాహోరీగా సాగుతుందని అంతా అనుకున్నారు. కానీ వాషింగ్టన్ సుందర్, శుభ్‌మన్ గిల్ ఆచితూచి ఆడారు. దాంతో గుజరాత్ టైటాన్స్ పవర్ ప్లేలో 2 వికెట్లు కోల్పోయి 48 పరుగులే చేసింది. సాధికారికంగా బ్యాటింగ్ చేసిన జోడీ.. వీలు చిక్కిన బంతిని బౌండరీకి తరలించింది. 90 పరుగుల భాగస్వామ్యంతో ప్రమాదకరంగా మారిన ఈ జోడీని షమీ విడదీసాడు. హాఫ్ సెంచరీకి చేరువైన వాషింగ్టన్ సుందర్(49)ను అనికేత్ వర్మ స్టన్నింగ్ క్యాచ్‌తో పెవిలియన్ చేర్చాడు. అయితే ఈ క్యాచ్ అందుకునే క్రమంలోబంతి నేలకు తాకినట్లు కనిపించింది. కానీ అంపైర్ అనికేత్ వర్మ చేతి వేళ్లు బాల్ కింద ఉన్నాయని చెప్పి ఔటిచ్చాడు. షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్(23 నాటౌట్) సాయంతో శుభ్‌మన్ గిల్ గుజరాత్‌ను విజయం దిశగా నడిపించాడు. 36 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న గిల్.. అనంతరం దూకుడుగా ఆడాడు. రూథర్ పోర్డ్ సైతం బౌండరీలు

బాదడంతో గుజరాత్ విజయం లాంఛనమైంది. కాగా గుజరాత్ టైటాన్స్ పేసర్ల అద్భుత ప్రదర్శనతోనే తాము ఓటమిపాలయ్యామని సన్‌రైజర్స్



హైదరాబాద్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ తెలిపాడు. డ్యూ కూడా తమ విజయవకాశాలను దెబ్బతీసిందని చెప్పాడు. తమ జట్టు శైలికి భిన్నంగా పిచ్ ఉందని అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా ఆదివారం ఉప్పల్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ 7 వికెట్ల తేడాతో

సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను ఓడించింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 152 పరుగులు చేసింది. నితీష్ కుమార్ రెడ్డి(34 బంతుల్లో 3 ఫోర్లతో 31), హెన్రీచ్ క్లాసెన్(19 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్‌తో 27) టాప్ స్కోరర్లుగా నిలవగా.. ప్యాట్ కమిన్స్(9 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 22 నాటౌట్) మెరుపులు మెరిపించాడు. గుజరాత్ టైటాన్స్ బౌలర్లలో మహమ్మద్ సిరాజ్(4/17) నాలుగు వికెట్లతో సన్‌రైజర్స్ హైదరాబాద్ పతనాన్ని శాసించాడు. ప్రసిధ్ కృష్ణ, సాయి కిషోర్ రెండేసి వికెట్లు తీసారు. ఈ మ్యాచ్ అనంతరం తమ ఓటమిపై స్పందించిన ప్యాట్ కమిన్స్.. ఇది హైదరాబాద్ సంప్రదాయ పిచ్‌లా లేదన్నాడు. 'ఇది ఏమాత్రం హైదరాబాద్ సంప్రదాయ వికెట్ కాదు. బ్యాటింగ్‌కు చాలా కష్టంగా మారింది. దాంతో మ్యాచ్‌పై పట్టు సాధించలేకపోయాం. మేం ఆశించినంత స్పిన్ కూడా లభించలేదు. మేం కొన్ని పరుగులు తక్కువ చేశాం. గుజరాత్ అద్భుతంగా బ్యాటింగ్ చేసింది. డ్యూ కూడా ప్రభావం చూపింది. పిచ్ పేస్‌కు అనుకూలంగా ఉందనే సిమర్జిత్ సింగ్‌ను ఇంపాక్ట్ ప్లేయర్‌గా ఆడించాం. ముందుగా రాహుల్ చాహర్‌ను ఆడించాలనుకున్నాం. కానీ గుజరాత్ పేసర్లు మమ్మల్ని కట్టడి చేయడంతో సిమర్జిత్ సింగ్‌ను బరిలోకి దించాం.'అని ప్యాట్ కమిన్స్ చెప్పుకొచ్చాడు.

# పంత్, బౌలర్ దిగ్వేష్ సింగ్‌కు బీసీసీఐ షాక్

ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 12 పరుగుల తేడాతో లక్నో సూపర్ జెయింట్స్ విజయం సాధించింది. శుక్రవారం రాత్రి



అటల్ బిహారీ వాజ్‌పేయి ఎకానా క్రికెట్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో చివరి వరకు ఉత్కంఠగా సాగింది. ముంబై ఇండియన్స్ పై నెగ్గిన తర్వాత లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషబ్ పంత్ తో పాటు యువ స్పిన్నర్ దిగ్వేష్ సింగ్ కు బీసీసీఐ జరిమానా విధించింది. ఈ ప్లేయర్లు ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు వేర్వేరు కారణాలతో జరిమానా విధించింది. ఐపీఎల్ 2025లో భాగంగా ఏప్రిల్ 4న జరిగిన 16వ మ్యాచ్‌లో లక్నో జట్టు స్లో ఓవర్ రేటు కారణంగా కెప్టెన్ పంత్ కు రూ. 12 లక్షల జరిమానా విధించారు. ఇది ఐపీఎల్ ప్రవర్తనా నియమావళి లోని ఆర్టికల్ 2.22 ప్రకారం ఈ సీజన్‌లో లక్నో టీమ్ చేసిన తొలి తప్పిదం. నిబంధనల ప్రకారం జట్లు తమ నిర్ణీత ఓవర్లను నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయాల్సి ఉంటుంది. ముంబైతో మ్యాచ్ లో ఫీల్డ్ సెట్టింగ్ కు అధిక టైమ్ తీసుకోవడం, బౌలింగ్ మార్పులతో టైం పట్టడంతో.. నిర్ణీత టైం లోగా ఓవర్ల కోటాను లక్నో టీమ్ పూర్తి చేయలేదు. దాంతో జట్టు కెప్టెన్‌గా పంత్ దీనికి బాధ్యత వహించాల్సి ఉంటుంది. స్లో ఓవర్ రేటు కారణంగా జరిమానా విధించారు. "శుక్రవారం రాత్రి లక్నోలోని భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి ఎకానా క్రికెట్ స్టేడియంలో ముంబై ఇండియన్స్‌తో జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో లక్నో జట్టు స్లో ఓవర్ రేట్‌తో బౌలింగ్ చేసింది. ఆ కారణంగా లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషబ్ పంత్ కు జరిమానా విధించినట్లు" ఐపీఎల్ నిర్వాహకులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సీజన్‌లో అద్భుతమైన ప్రదర్శనలతో ఆకట్టుకుంటున్న బౌలర్లలో 23 ఏళ్ల ఫాస్ట్ బౌలర్ దిగ్వేష్ సింగ్ ఒకడు. అతడి మ్యాచ్ ఫీజులో ఏకంగా 50 శాతం జరిమానా విధించారు. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.5 ప్రకారం లెవల్ 1 తప్పిదం కారణంగా మ్యాచ్ ఫీజులో సగం కోత విధించినట్లు ప్రకటన విడుదల చేశారు. వికెట్ తీసిన తర్వాత అనుచిత భాషను ఉపయోగించడం, అనుచితంగా ప్రవర్తించడం లాంటివి చేయడం ఈ సీజన్‌లో అతని రెండవ తప్పిందం. ఏప్రిల్ 1న పంజాబ్ కింగ్స్‌తో జరిగిన %బూా+% మ్యాచ్‌లో ఇప్పటికే ఒక డీమెరిట్ పాయింట్ దిగ్వేష్ సింగ్ కోల్పోయాడు. యువ బౌలర్ దిగ్వేష్ మొత్తం 3 డీమెరిట్ పాయింట్లతో ఉన్నాడు. ఐపీఎల్ డిసిప్లినరీ ప్రోటోకాల్ ప్రకారం, లెవల్ 1 ఉల్లంఘనలు మ్యాచ్ రిఫరీ అధికార పరిధిలోకి వస్తాయి. వారు తీసుకున్నదే తుది నిర్ణయం ,ఆటగాళ్లు, జట్టు అందుకు కట్టుబడి ఉండాల్సి ఉంటుంది. లక్నో టీమ్ జిగ్వేష్ ను మెగా వేలంలో రూ.30 లక్షలకు తీసుకుంది. ఇదివరకే పంజాబ్ తో మ్యాచ్ లో నోట్ బుక్ సెలబ్రేషన్ తో రూ.1.87 లక్షలు జరిమానాకు గురయ్యాడు. ముంబైతో మ్యాచ్ లోనూ మరోసారి అతిగా సెలబ్రేట్ చేసుకుని ఈసారి రూ.3.75 లక్షల జరిమానాకు గురయ్యాడు. ఓవరాల్ గా నాలుగు మ్యాచ్ లకే రూ.5.62 లక్షలు జరిమానా కట్టాడు.మ్యాచ్ తరువాత ఆటగాళ్లు తమకు నచ్చిన రీతిలో సెలబ్రేట్ చేసుకోవచ్చు. కానీ మ్యాచ్ మధ్యలో వికెట్లు తీసిన సందర్భాలలో, ఏదైనా ఇతరత్రా సందర్భంలో అవతలి జట్టు ఆటగాళ్లతో దురుసుగా ప్రవర్తిస్తూ ఐపీఎల్ నియమావళి ఉల్లంఘించినట్లు గుర్తిస్తే మాత్రం జరిమానాతో పాటు మెరిట్ పాయింట్లు కోల్పోతారు. ఇవి మరింత పెరిగితే మ్యాచ్ ల నుంచి నిషేధం పడిన సందర్భాలు ఉన్నాయి. పలువురు ఆటగాళ్లతో పాటు కెప్టెన్లు కొన్ని మ్యాచ్ లలో నిషేధం ఎదుర్కొన్నార. ముంబై ఇండియన్స్ తో జరిగిన మ్యాచ్‌లో ఓపెనర్లు మిచెల్ మార్ష్, ఐడెన్ మార్‌క్రమ్ హాఫ్ సెంచరీలతో రాణించారు. ఆపై బౌలింగ్ లోనూ సమష్టిగా రాణించడంతో పటిష్ట ముంబైని కట్టడి చేయగలిగారు. దిగ్వేష్ సింగ్, శార్దూల్ ఠాకూర్, అవేష్ ఖాన్ కీలక సమయాల్లో రాణించి వికెట్లు తీయడంతో ముంబై నుంచి విజయాన్ని లక్నో లాగేసుకుంది.

# రాహుల్ ఖాతాలో అరుదైన ఘనత



ఢిల్లీ తరపున ఓపెనింగ్ బ్యాటర్‌లో కేఎల్ రాహుల్ బరిలోకి దిగి ప్రత్యేక జాబితాలో చోటు సంపాదించాడు. కేఎల్ రాహుల్ ఇప్పుడు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల ప్రత్యేక క్లబ్‌లోకి ప్రవేశించాడు.ఐపీఎల్ చరిత్రలో ఓపెనింగ్ బ్యాటర్‌గా 100 మ్యాచ్‌లు ఆడిన 13వ బ్యాటర్‌గా కేఎల్ రాహుల్ నిలిచాడు. కేఎల్ రాహుల్ కంటే ముందు ఓపెనింగ్ బ్యాటర్లుగా 100 మ్యాచ్‌లు ఆడిన బ్యాటర్లు 12 మంది మాత్రమే ఉన్నారు. కానీ ఇప్పుడు కేఎల్ రాహుల్ సీఎస్కేపై ఓపెనింగ్ బ్యాటర్‌గా ఆడటం ద్వారా ప్రత్యేక జాబితాలో తన స్థానాన్ని సంపాదించుకున్నాడు. అయితే ఐపీఎల్‌లో ఓపెనింగ్ బ్యాటర్‌గా అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాడిగా శిఖర్ ధావన్ నిలిచాడు. శిఖర్ ధావన్ తన కెరీర్‌లో 202 మ్యాచ్‌లు ఆడాడు. దీని తర్వాత రెండో నంబర్‌లో డేవిడ్ వార్నర్ ఉన్నాడు. డేవిడ్ వార్నర్ 163 మ్యాచ్‌లు ఆడగా.. అజింక్య రహానే 127 మ్యాచ్‌లతో మూడో స్థానంలో ఉన్నాడు. గౌతమ్ గంభీర్ 123 మ్యాచ్‌లతో నాలుగో స్థానంలో ఉన్నాడు. క్రిస్ గేల్ 123 మ్యాచ్ లతో జాబితాలో ఐదో స్థానంలో ఉన్నాడు.ఐపీఎల్ 2025లో కేఎల్ రాహుల్ సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో తొలి మ్యాచ్ ఆడాడు. కానీ ఈ మ్యాచ్‌లో కేఎల్ రాహుల్ 4వ స్థానంలో బ్యాటింగ్ చేస్తూ కనిపించాడు. కేఎల్ రాహుల్ 5 బంతుల్లో 15 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్‌లో కేఎల్ రాహుల్ జీషన్ అన్సారీ చేతిలో క్లీన్ బౌల్డ్ అయ్యాడు. ఢిల్లీకి ముందు కేఎల్ రాహుల్ లక్నో సూపర్ జెయింట్స్ తరపున ఆడేవాడు. కేఎల్ రాహుల్ 2022 నుంచి 2024 వరకు లక్నోకు కెప్టెన్‌గా కూడా వ్యవహరించాడు. అయితే ఈ సీజన్ లో కేఎల్ రాహుల్ ఢిల్లీ తరపున ఆటగాడిగా పాల్గొంటున్నాడు.



# ఓదెల 2 ట్రైలర్ ఏప్రిల్ 8న ముంబైలో లాంచ్

తమన్నా భాటియా హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'ఓదెల 2'లో నెవర్ బిఫోర్ క్యారెక్టర్ లో అలరించడానికి సిద్ధంగా వున్నారు. సూపర్ నాచురల్ థ్రిల్లర్ 'ఓదెల రైల్వే స్టేషన్'కి సీక్వెల్ ఇది. అశోక్ తేజ దర్శకత్వంలో, మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్‌పై డి మధు నిర్మించిన ఈ చిత్రం ప్రతి అప్‌డేట్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. ఇటీవలి రిలీజిన టీజర్ ఎక్సయిట్మెంట్ పెంచింది, అంచనాలను మరో స్థాయికి తీసుకెళ్ళింది. ఇప్పుడు మేకర్స్ సినిమా థియేట్రికల్ ట్రైలర్ అప్‌డేట్‌తో వచ్చారు.

ఓదెల 2 థియేట్రికల్ ట్రైలర్ ఈ నెల 8న ముంబైలో జరిగే అద్భుతమైన ఈవెంట్ లో గ్రాండ్‌గా లాంచ్ కానుంది. కోర్ టీమ్ హాజరు కానున్న ఈ కార్యక్రమంలో టీమ్ తెలుగు, హిందీ ట్రైలర్‌లను లాంచ్ చేయనుంది.

ఈ సినిమా ప్రారంభోత్సవం కాశీలో జరిగింది. టీజర్‌ను కుంభమేళాలో లాంచ్ చేశారు. ఇప్పుడు, ట్రైలర్‌ను లాంచ్ చేయడానికి మేకర్స్ ముంబైని ఎన్నుకున్నారు. విడుదల దగ్గర పడుతుండటంతో ఓదెల 2 ప్రచార కార్యక్రమాలు దూకుడుగా జరుగుతున్నాయి.

ఏప్రిల్ 17న థియేటర్లలో విడుదల కానున్న ఓదెల 2 ఈ వేసవిలో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ లో ఒకటిగా నిలుస్తుంది. తమన్నా భాటియా నాగ సాధువుగా అద్భుతంగా నటించి పవర్ ఫుల్ పాత్రకు ప్రాణం పోశారు.

హెబ్బా పటేల్, వసిష్ట ఎన్ సింహా ఈ చిత్రంలో ముఖ్యమైన పాత్రలు పోషిస్తున్నారు. ఎక్సయిటింగ్ యాక్షన్‌ను అద్భుతమైన కథలతో కలపగల సామర్థ్యం వున్న సంపత్ నంది ఓదెల 2 చిత్రాన్ని సూపర్ విజన్ చేస్తున్నారు.

ఈ చిత్రానికి కాంతర ఫేం అజనీష్ లోక్‌నాథ్ మ్యూజిక్ అందిస్తున్నారు. రాజీవ్ నాయర్ ఆర్ట్ డైరెక్టర్, సౌందర్‌రాజన్ ఎస్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. టాలెంటెడ్ టీమ్‌తో ఓదెల2 సినిమా మెమరబుల్ ఎక్స్ పీరియన్స్ ని అందించబోతోంది.

# 'అర్జున్ S/O వైజయంతి' శ్రీరామ నవమి శుభ సందర్భంగా బ్రాండ్ న్యూ పోస్టర్ రిలీజ్

నందమూరి కళ్యాణ్ రామ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ అర్జున్ S/O వైజయంతి. ఈ చిత్రంలో విజయశాంతి పవర్ ఫుల్ పాత్రలో కనిపిస్తున్నారు. ఈ యాక్షన్-ప్యాక్డ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో ఈ రెండు పాత్రలు మధ్య డైనమిక్స్ కీలకంగా వుండబోతున్నాయి. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించి



ఈ చిత్రాన్ని అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్‌లపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించారు. ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. ఈ రోజు శ్రీరామ నవమి శుభ సందర్భంగా మేకర్స్ ఈ సినిమా నుంచి కొత్త పోస్టర్ రిలీజ్ చేశారు. కళ్యాణ్ రామ్, విజయశాంతి లని డైనమిక్ గా ప్రజెంట్ చేసిన ఈ పోస్టర్ అదిరిపోయింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

'అర్జున్ S/O వైజయంతి' టీజర్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఫస్ట్ సింగిల్ నయాల్ది సాంగ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది.

ప్రస్తుతం సినిమా ప్రమోషన్స్ ఫుల్ స్వింగ్ లో జరుగుతున్నాయి. శ్రీరామ నవమి సందర్భంగా స్పెషల్ ఇంటర్వ్యూ చేశారు. ఇది సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మేకర్స్ తర్వలోనే గ్రాండ్ ఈవెంట్ లో ట్రైలర్ లాంచ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నారు.

ఈ మూవీ వండర్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందిస్తుందని హామీ ఇస్తుంది. సోహైల్ ఖాన్, సాయి మంజ్రేకర్, శ్రీకాంత్, యానిమల్ పృథ్వీరాజ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి బి అజనీష్ లోక్‌నాథ్ సంగీతం, రామ్ ప్రసాద్ సినిమాటోగ్రఫీ, ఎడిటింగ్ తమ్మిరాజు, స్క్రీన్‌ప్లే శ్రీకాంత్ విస్సా. ఈ సినిమా ఏప్రిల్ 18న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్ రిలీజ్ కానుంది

# గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, జాన్వీ కపూర్, బుచ్చిబాబు సానా, ఏఆర్ రెహమాన్, మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణ లో వృద్ధి సినిమాస్ బ్యానర్ పైన వెంకట సతీష్ కిలారు నిర్మిస్తోన్న భారీ పాన్-ఇండియా చిత్రం 'పెద్ది' నుంచి అద్భుతమైన 'ఫస్ట్ షాట్'కి ట్రెమెండస్ రెస్పాన్స్.. మార్చి 27, 2026న మూవీ వరల్డ్ వైడ్ గ్రాండ్ రిలీజ్

"ఒకే పని సెసేనాకి ఒకే నాగ బతికేనాకింత పెద్ద బతుకెందుకుఏదైనా ఈ నేల మీద ఉన్నప్పుడే సేసేయాలాపుడతామా ఏటి... మళ్ళీసెప్మీ!"అని అంటున్నారు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్. అదేంటో తెలుసుకోవాలంటే.. ఆయన టైటిల్ పాత్రలో నటిస్తోన్న లేటెస్ట్ భారీ పాన్ ఇండియా మూవీ 'పెద్ది' సినిమా చూడాల్సిందేనంటున్నారు మేకర్స్. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ మోస్ట్ అవెయిటెడ్ పాన్ ఇండియా మూవీ 'పెద్ది'. నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఫిల్మ్ మేకర్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రం నుంచి రీసెంట్‌గా విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్‌కి అమేజింగ్ రెస్పాన్స్ వచ్చిన సంగతి తెలిసిందే. ప్రముఖ నిర్మాణ సంస్థలు మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు ఈ చిత్రాన్ని అన్‌కాంప్రమైజ్డ్‌గా నిర్మిస్తున్నారు. బలమైన నేపథ్యం, చిత్ర బృందంతో రూపొందుతోన్న పెద్ది చిత్రం భారతీయ సినిమాలో ప్రత్యేక చిత్రంగా సెన్సేషన్‌కి నాంది పలుకుతోంది. శ్రీ రామ నవమి సందర్భంగా ఈ సినిమా నుంచి ఫస్ట్ షాట్ గ్లింప్స్‌ను మేకర్స్ విడుదల చేసి సినిమా రిలీజ్ డేట్‌ను ప్రకటించటం విశేషం.


పెద్ది ఫస్ట్ షాట్ వీడియోను గమనిస్తే భారీ జన సమూహం రామ్ చరణ్ కోసం ఉత్సాహంగా కేరింతలు కొడుతుంటారు. అలాంటి సందర్భంలో అందరూ వావ్ అంటూ ఆశ్చర్యపోయేలా, పవర్‌ప్యాక్డ్ ఎంట్రీ ఇచ్చేశారు గ్లోబల్ స్టార్. భుజంపై బ్యాట్‌ను తీసుకొస్తూ, బీడీ తాగుతూ తిరుగులేని ఆత్మవిశ్వాసంతో హీరో క్రికెట్ మైదానంలోకి అడుగు పెడతాడు. ఆ ఎంట్రీ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఇక చరణ్ డిఫరెంట్ యాసతో చెప్పిన డైలాగ్ డెలివరీ సన్నివేశాన్ని నెక్ట్స్ రేంజ్‌కు తీసుకెళ్లింది. చరణ్ చెప్పిన ఆ సింగిల్ డైలాగ్ చాలా పవర్‌ఫుల్‌గా, ప్రభావవంతంగా, జీవన దృక్పథాన్ని, పాత్ర సారాంశాన్ని సంపూర్ణంగా ప్రతిబింబించేలా ఉంది.

ఫస్ట్ షాట్‌లోని మిగతా యాక్షన్ సన్నివేశాల గురించి ప్రధానంగా చెప్పుకోవాలి.. చరణ్ పొలాల్లో పరిగెత్తుతూ వెళ్లి, గోని సంచిని చించి చేతికి చుట్టుకుంటూ, చివరగా క్రికెట్ మైదానంలోకి అడుగు పెట్టటం.. అలాగే క్రికెట్ క్రీజ్ నుంచి బయటకు వచ్చి బ్యాట్ హ్యాండిల్‌ను నేలపై కొట్టి, బంతిని బలంగా బాదితే అది బౌండరీని దాటే సీన్ గూజ్ బంప్స్‌ను తెప్పిస్తుంది. సినిమాను ఎప్పుడెప్పుడు చూడాలా? అనే ఆశను ఇంకా పెంచేలా ఈ సన్నివేశం ఉంది.

రామ్ చరణ్ రగ్డ్ లుక్, పొడవాటి జుట్టు, గుబురు డద్దం, ముక్కుకి ధరించిన రింగు ఇవన్నీ తన క్యారెక్టర్‌లోని రానెస్, పాత్రలోని ఇన్‌టెన్స ిటీని తెలియజేస్తున్నాయి. తన డైలాగ్ డెలివరీలోని పదును, దాన్ని ఆయన డిక్షన్‌తో పలికిన తీరు, బాడీ లాంగ్వేజ్ ప్రేక్షకులను కట్టిపడ ేస్తున్నాయి. విజయనగరం యాసతో రామ్ చరణ్ డైలాగ్ చెప్పిన విధానం చూడ ముచ్చటగా ఉంది. ఇది ఆయన పాత్రను మరింత ప్రామాణికంగా, శక్తివంతంగా చూపిస్తోంది. అలాగే జీవితంలో సాధించాలనుకున్నప్పుడు ఎలా ఉండాలనే దాన్ని డైలాగ్ రూపంలో చెప్పిన తీరు జీవన తత్వాన్ని తెలియజేస్తోంది. రామ్ చరణ్ తనదైన నటనతో పెద్ది పాత్రను అత్యద్భుతంగా, తిరుగులేని విధంగా ఆవిష్కరిస్తున్నారని చెప్పొచ్చు.

డైరెక్టర్ బుచ్చిబాబుని ఈ సందర్భంలో ప్రశంసించకుండా ఉండలేం. జీవితంలో మనకు కనిపించే పాత్రను అసాధారణ రీతిలో జీవం పోశారు. ప్రతి సన్నివేశం, ప్రతి క్షణం ఒక కచ్చితత్వాన్ని సూచిస్తుంది. సాంకేకతంగానూ, నిర్మాణ పరంగానూ ప్రతీ ఫ్రేమ్ అద్భుతంగా కనిపిస్తోంది. స్టార్ సినిమాటోగ్రాఫర్ ఆర్.రత్నవేల్ ఒక్కో సన్నివేశాన్ని తన కెమెరాలో పిక్చరైజేషన్ తీరు అద్భుతం. ఆస్కార్ విన్నర్ ఎ.ఆర్.రెహమాన్ అందించిన నేపథ్య సంగీతం సన్నివేశాలను మరింత గొప్పగా, శక్తివంతంగా ఆవిష్కరిస్తున్నాయి. గ్రామీణ నేపథ్యం కోసం వేసిన సెట్స్ చూస్తుంటే నిర్మాణ పరంగా ఎక్కడా వెనుకడుగు వేయకుండా అంతర్జాతీయ ప్రమాణాలతో జీవం పోసేలా ఉన్నాయి. ప్రొడక్షన్ డిజైనర్ అవినాష్ కొల్ల ప్రొడక్షన్ డిజైనింగ్ వర్క్ పెద్ది ప్రపంచంలోకి అందరినీ లీనమయ్యేలా చేస్తుంది. ఓ కొత్త అనుభూతినిస్తోంది. నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఎడిటర్ నవీన్ నూలి చెప్పాలనుకున్న విషయాన్ని ఆకర్షణీయంగా, గ్రిప్పింగ్‌గా మలిచినట్లు కనిపిస్తుంది.

రామ్ చరణ్ అద్భుతమైన, మాస్ అప్పీల్‌తో కూడిన పెర్ఫామెన్స్.. బుచ్చిబాబు చక్కటి రైటింగ్, టేకింగ్.. అద్భుతమైన నటీనటులు, సాంకేతిక నిపుణులతో కూడిన టీమ్ ఉన్న పెద్ది సినిమా ఉన్నత స్థాయి ప్రమాణాలతో రూపొందుతోంది. తాజాగా విడుదలైన ఫస్ట్ షాట్ సినిమాపై అంచనాలను మరింతగా పెంచింది. ఈ చిత్రాన్నివచ్చే ఏడాది రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా మార్చి 27, 2026లో వరల్డ్ వైడ్ గ్రాండ్ రిలీజ్ చేస్తున్నారు. ఈ చిత్రం ప్రేక్షకులకు అసమానమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను అందించటానికి సిద్ధమవుతోంది.



# 'బ్యూటీ' నుంచి బ్యూటీఫుల్ సాంగ్ 'కన్నమ్మ' విడుదల

వానరా సెల్యూలాయిడ్, మారుతీ టీం ప్రొడక్ట్, జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 'బ్యూటీ'. గీతా సుబ్రమణ్యం, హలో వరల్డ్, భలే ఉన్నాడే ఫేమ్ జె.ఎస్.ఎస్. వర్ధన్ మాటలు, దర్శకత్వం వహించిన 'బ్యూటీ' చిత్రాన్ని అడిదాల విజయపాల్ రెడ్డి, ఉమేష్ కె ఆర్ బన్సాల్ నిర్మించారు. ఈ సినిమాకు కథ, స్క్రీన్‌ప్లేని ఆర్.వి. సుబ్రహ్మణ్యం అందించారు. ఈ చిత్రంలో అంకిత్ కొయ్య, నీలఖి పాత్ర హీరో హీరోయిన్లుగా నటించారు.

ఇప్పటికే 'బ్యూటీ' చిత్రం నుంచి రిలీజ్ చేసిన పోస్టర్లు, మోషన్ పోస్టర్, గ్లింప్స్, పాటలు అన్నీ కూడా ఆడియెన్స్‌ను ఆకట్టుకున్నాయి. ఇక తాజాగా ఈ చిత్రం నుంచి ఓ బ్యూటీఫుల్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. 'కన్నమ్మ కన్నమ్మ' అంటూ సాగే ఈ పాటను సనారే రాయగా.. ఆదిత్య ఆర్కే, లక్ష్మీ మేఘన ఆలపించారు. ఇక విజయ్ బుల్గానిన్ హృద్యమైన బాణీ అందరినీ ఆకట్టుకునేలా ఉంది. పాట సాహిత్యం గానీ, పిక్చరైజేషన్ గానీ, హీరో హీరోయిన్ల కెమిస్ట్రీ గానీ ఎంతో అద్భుతంగా ఉంది. కన్నమ్మ పాట శ్రోతల్ని ఇట్టే ఆకట్టుకునేలా ఉంది.

ఆయ్, మారుతీ నగర్ సుబ్రహ్మణ్యం వంటి హిట్ చిత్రాల్లో తనదైన మార్క్ క్రియేట్ చేసుకున్న అంకిత్ కొయ్య బ్యూటీ చిత్రంలో సోలో లీడ్‌గా అందరినీ మెప్పించేలా ఉన్నారు. ఈ చిత్రంలో నరేష్, వాసుకి, నంద గోపాల్, సోనియా చౌదరి, నితిన్ ప్రసన్న, మురళీ గౌడ్, ప్రసాద్ బెహరా వంటి వారు కీలక పాత్రలు పోషించారు.

ఈ చిత్రానికి సినిమాటోగ్రఫర్‌గా శ్రీ సాయి కుమార్ దారా పని చేస్తున్నారు. విజయ్ బుల్గానిన్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రానికి ఆర్ట్ డైరెక్షన్: బేబీ సురేష్ భీమగాని, ఎడిటింగ్: ఎస్‌బి ఉద్ధవ్. ఈ ఏడాదిలో రాబోతోన్న క్రేజీ ప్రాజెక్టుల్లో 'బ్యూటీ' కూడా ఒకటి కానుంది. ఈ సినిమాకు బి.ఎస్. రావు ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.





# సక్సెస్ సెలబ్రేషన్స్ చేసుకున్న LYF మూవీ టీం!

తాజాగా విడుదలైన "LYF – Love Your Father" చిత్రం ప్రేక్షకుల మనసులను ఆకట్టుకుంటుంది. ఈ సినిమా విడుదలకి ముందే ట్రైలర్ తో ఒక్కసారిగా భారీ అంచనాలను పెంచింది. ముఖ్యంగా ఈ సినిమా ప్రమోషన్స్ తో జనాల్లోకి బాగా వెళ్ళింది. రిలీజ్ అయ్యాక కూడా జనాల అంచనాలను అందుకోవడంలో విజయం సాధించింది. ఈ సినిమాలో తండ్రి-కొడుకుల అనుబంధాన్ని భావోద్వేగపూరితంగా చిత్రీకరించారు. SPB చరణ్, శ్రీ హర్ష, కషిక కపూర్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రాన్ని పవన్ కేతరాజు దర్శకత్వంలో మనీషా ఆర్ట్స్ అండ్ మీడియా, అన్నపరెడ్డి స్టూడియోస్ నిర్మించాయి.

ఈ సినిమా ఇంత పెద్ద హిట్ అయినందుకు మూవీ టీం సెలబ్రేషన్స్ చేసుకున్నారు. ఈ సినిమాని ఆదరించినందుకు ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ముందుగా హీరో హర్ష మాట్లాడుతూ.. "ఈ సినిమా ఇంత పెద్ద హిట్ అవుతుందని అస్సలు అనుకోలేదు. మా సినిమాని ఇంత పెద్ద హిట్ చేసినందుకు ప్రేక్షకులకు కృతజ్ఞతలు. ఇంకా సినిమా చూడని వారుంటే ఖచ్చితంగా వెళ్లి చూడండి. తప్పకుండా నచ్చుతుంది" అని అన్నారు.


ఇక డైరెక్టర్ పవన్ కేతరాజు మాట్లాడుతూ.." సినిమా చాలా బాగుందని చాలా మంది ఫోన్లు చేస్తున్నారు. ఇంత చిన్న సినిమాని ఆదరించినందుకు ప్రేక్షకులకు కృతజ్ఞతలు. చాలా మంది ఫోన్లు చేసి తమకు ఈ సినిమా చూశాక వాళ్ళ తండ్రి గుర్తొస్తున్నారు అని చెప్పారు. ఇంటర్వెల్, క్లైమాక్స్ అదిరిపోయిందని అంటున్నారు. నిజంగా ఈ సినిమాకి ఇంతలా కనెక్ట్ అయినందుకు హ్యాపీగా ఉంది. " అని అన్నారు.

ఇక నిర్మాత కిషోర్ రాఠి మాట్లాడుతూ.. "సినిమా చాలా బాగుందని చూసినవారు అంటున్నారు. చాలా సంతోషంగా ఉంది. మనీషా ఆర్ట్స్ బ్యానర్ లో గత నలభై ఏళ్లుగా ఇలాంటి కుటుంబ కథ చిత్రాలే తీస్తున్నాం. వాటిలో చాలా వరకు ప్రేక్షకుల ఆదరణలు పొందాయి. ఈ సినిమా కూడా మంచి ఆదరణ పొందింది. అందుకు ప్రేక్షకులకు చాలా థాంక్స్. ఇంతమంచి సినిమా తీసినందుకు డైరెక్టర్ పవన్ గారికి కూడా నా ధన్యవాదాలు" అని అన్నారు.

ఇక సహనటుడు బంటి మాట్లాడుతూ.. " ఈ సినిమాని సపోర్ట్ చేసినందుకు చాలా థాంక్స్.. ఈ సినిమాలో హీరో ఫ్రెండ్ క్యారెక్టర్ చేశాను. చాలా మంచి రెస్పాన్స్ వస్తుంది. మా లాంటి కొత్త యాక్టర్స్ ని ఇలాగే ఎప్పుడు సపోర్ట్ చెయ్యాలని కోరుకుంటున్నాను " అని అన్నారు.

# 'శంబాల'నుంచి హనుమంతు పాత్రలో మెప్పించనున్న మధునందన్

యుగంధర్ ముని దర్శకత్వంలో ప్రతిష్టాత్మక షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై రాజశేఖర్ అన్నభీమోజు, మహీధర్ రెడ్డి నిర్మిస్తున్న చిత్రం 'శంబాల: ఎ మిస్టికల్ వరల్డ్'. ప్రామిసింగ్ స్టార్ ఆది సాయికుమార్ మొదటి సారిగా సూపర్ నేచురల్ హారర్ థ్రిల్లర్ చిత్రంతో రాబోతున్నారు. ఇప్పటికే రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్, అర్చనా అయ్యర్, స్వసిక కారెక్టర్ లుక్ పోస్టర్‌లు



ఎంతగా వైరల్ అయ్యాయో అందరికీ తెలిసిందే. ప్రస్తుతం మేకర్స్ ఇప్పుడు మరో కీలక పాత్రను పరిచయం చేశారు.

టాలెంటెడ్ ఆర్టిస్ట్ మధునందన్ ఈ శంబాల చిత్రంలో హనుమంతు అనే కానిస్టేబుల్ పాత్రను పోషిస్తున్నారు. అతని పాత్రకు సంబంధించి పరిచయం చేస్తూ వదిలిన పోస్టర్ అందరినీ ఆకట్టుకుంటోంది. ముఖంపై భయం.. లాంతరు పట్టుకుని దిక్కులు చూస్తున్నట్టుగా కనిపిస్తున్న పోస్టర్.. వెనుక గోడపై ఒక దిష్టిబొమ్మ, వెనకాల ఒక ఆలయం ఇవన్నీ చూస్తుంటే సినిమాపై ఆసక్తి పెరిగేలా ఉంది.

ఈ సినిమా షూటింగ్ ప్రధానంగా హైదరాబాద్‌లోని ప్రఖ్యాత రామోజీ ఫిల్మ్ సిటీ (RFC)లో జరుగుతోంది. రవివర్మ, మీసాల లక్ష్మణ్ కూడా ప్రముఖ పాత్రల్లో నటిస్తున్నారు.

హాలీవుడ్ లెజెండ్ హన్స్ జిమ్మెర్‌తో కలిసి పనిచేసిన భారతీయ స్వరకర్త శ్రీరామ్ మద్దూరి ఈ చిత్రానికి సంగీతాన్ని అందిస్తున్నారు. పురాతన యుగం, వేల ఏళ్ల క్రితం జరిగిన సంఘటనల ఆధారంగా ఓ అద్భుతమైన కల్పనకు ప్రాణం పోస్తున్నారు. విజువల్ వండర్‌గా, హై టెక్నికల్ స్టాండర్డ్స్‌లో శంబాల చిత్రాన్ని రూపొందిస్తున్నారు. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన ఇతర వివరాల్ని ప్రకటించనున్నారు.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756